నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
1
వరంగల్
సోమవారం డిసెంబర్ 9, 2024

నేడు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 10:30కు జరిగే సోనియాగాంధీ జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.



పర్వతగిరి :మండల కేంద్రంలో నేడు ఘనంగా నిర్వహించనున్న సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ పిలుపునిచ్చారు. ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, మండల ముఖ్య నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, కిసాన్ సెల్,బీసీ సెల్,ఎస్టీ సెల్, సేవాదళ్,ఎస్సీ సెల్, మైనార్టీ సెల్, అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



కులాంతర, మతాంతర వివాహ రక్షణ చట్టం తేవాలి

- నాగమణి అంతకులను కఠినంగా శిక్షించాలి
- కేవీపీఎస్, ఐద్వా ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న ఘటనల నేపథ్యంలో కులాంతర మతంతర వివాహాల రక్షణ చట్టం చేయాలని కెవీపీఎస్, ఐద్వా వరంగల్ జిల్లా కార్యదర్శిలు ఆరూరి కుమార్ నలిగంటి రత్నమాల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం శివనగర్‌లోని రఘునాథ్‌భవన్‌లో కేవీపీఎస్, ఐద్వా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఊసిల్ల కుమార్, ఐద్వా నాయకురాలు భవాని అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐద్వా, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శులు నలిగంటి రత్నమాల, ఆరూరి కుమార్ మాట్లాడారు. రాష్ట్రంలో 108కుల హత్యలు జరిగిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఐదు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ నాగమణి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని వివాహం చేసుకుందని, సొంత తమ్ముడే అత్యంత నిరంకుశంగా నరికి చంపడం దారుణమన్నారు. దీనిపై కొన్ని భావాజాల శక్తులు కేసులు పక్కదో పట్టించడానికి ప్రయత్నిస్తున్నాయని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ సంఘాలు కలిసి కులహత్యలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. నాగమణి హత్యపై ఫాస్ట్రాకోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి పునరావత్తం కాకుండా ప్రభుత్వం యంత్రాంగం ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఐద్వా, కేవీపీఎస్ నాయకులు ఇల్లందు ఎలీషా,.కాంపెల్లి అనిత, బాబు, శ్రీరాముల దివ్య, శ్రీలత, సాయిలు, ఎలిజబెత్, లక్ష్మీ, కమల, రూపా, సురేందర్ పాల్గొన్నారు.



పద్మశాలీల సంక్షేమానికి కృషి : దొంతి

కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభం

నవతెలంగాణ-నర్సంపేట

సర్వాపురంలో పద్మశాలి భవనాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఆదివారం పట్టణంలోని 5వ వార్డులో పద్మశాలి కమ్యూనిటీ హాలును ప్రారంభించి మాట్లాడారు. పద్మశాలిలు సంక్షేమానికి కృషి చేస్తానని చెప్పారు. సంఘం స్వతహాగా నిధుల సేకరణతో భవనాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆదర్శమని అన్నారు. చుట్టూ పరహరి గోడ కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తాననీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్వపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు కూచన రవీందర్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకటి రాజ్‌కుమార్, గౌరవ అధ్యక్షులు వేముల బాలరాజు, అసోసియేషన్ అధ్యక్షులు దుస్స శివశంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర ఓంప్రకాష్ , ప్రధాన కార్యదర్శి (కార్యాలయం) గంజి శ్రీనివాస్, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్, వరంగల్ జిల్లా కన్వీనర్ బాల్నే శరత్‌బాబు, పెండెం రామానంద్ టీపీసీసీ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శులు పెండం శివానంద్, వలపదాసు శ్యాంసుందర్, గుడిమల్ల కృష్ణారావు, కాంగ్రెస్ జిల్లా అధికారిక ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ జెడ్పీటీసీ పెండెం రాజేశ్వరీ, సర్పంచ్ చిలువేరు రజనీభారతి, పద్మశాలి సంఘం అధ్యక్షులు కూచన రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



చపాట రకం మిర్చికి.. జియాగ్రఫీకల్ ఇండెక్స్ ట్యాగ్ గుర్తింపుపై హర్షం

ఫలించిన నాటి శ్రమ..రైతులకు అభినందన

నవతెలంగాణ-నర్సంపేట

చపాట మిరపకు జియాగ్రఫీకల్ ఇండక్స్ ట్యాగ్(జీఐ) గుర్తింపు రావడం పట్ల మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హర్షం వెలుచ్చారు. ఆదివారం దుగ్గొండి మండలంల తిమ్మంపేటలోని ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెనీ లిమిటెడ్ (ఎఫ్‌పీవో)ను పెద్ది సందర్శించారు. ఈ సందర్భంగా ఎఫ్‌పీవో డైరెక్టర్‌లను సన్మానించి అభిందనించారు. 2019లో 89 ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీలను ఏర్పాటు చేసి రైతులను ప్రోత్సహించడం వల్ల నియోజకవర్గంలో రైతులు ఉత్పాదకాలను గణనీయంగా పెంచుకొని కొనుగోలు చేసి వ్యాపార వృద్ధి సాధించారని తెలిపారు. నర్సంపేట, నల్లబెల్లి, దుగ్గొండి మండలాలలో చపాట రకం మిరప పంటను సాగు చేస్తున్నారన్నారు. గతంలో మిర్చి పంటకు నల్లి పురుగు ఇతర వ్యాధులు రాగా ముంబాయి, బెంగుళూరు నుంచి శాస్త్రవేత్తలను పిలిచి నేషనల్ ల్యాబ్‌ల ద్వారా పరీక్షలు చేయించామని గుర్తు చేశారు. అనేక పరిశోధన సంస్థలను సంప్రదించి చపాట రకం మిర్చికి తగిన గుర్తింపు కోసం ప్రయత్నం చేశామన్నారు. ఫలితంగా స్పైసెప్ బోర్డు, హర్టికల్చర్ ద్వారా రైతులకు అనేక రాయితీలు అందాయని చెప్పారు. తిమ్మంపేట ఎఫ్‌పీవో కొనుగోలు చేసిన చపాట రకం మిర్చికి జీఐ గుర్తింపు రావడం అభినందనీయమన్నారు. నాటి ముందు చూపు శ్రమ నేడు రైతులు పంటోత్పత్తులను నేరుగా కొనుగోలు చేసి వ్యాపారాన్ని అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజేశ్వరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిళి, ఎఫ్‌పీవో డైరెక్టర్‌లు పాల్గొన్నారు.



గొల్ల కురుమ హామీలను వెంటనే నెరవేర్చాలి

జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్
ఈ నెల 12న ఇందిరాపార్క్ వద్ద ధర్నా

నవతెలంగాణ-పర్వతగిరి

ఎన్నికల ముందు గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ధర్నాకు సంబంధించిన కరపత్రాలను సంఘ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్లకురుమల అకౌంట్లోకి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల12న ఇందిరా పార్క్ ముందు జరిగే ధర్నాకు గొల్లకురుమలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం జిల్లా నాయకులు చీమల బిక్షపతి,ఆదొండ బిక్షపతి,జంగా మల్లికార్జున, సకినాల వెంకన్న, కత్తుల శ్రీశైలం, మంతుర్తి శ్రీశైలం, మట్ట సతీష్, మధు గాని భాష, జంగ వీరమల్లు, ముక్కెర సుధాకర్ పాల్గొన్నారు.

పెచ్చులూడుతున్న భవనంలో..

ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విధులు

కాలం చెల్లిన భవనంలో
ఆర్అండ్‌బీ ఎలక్ట్రికల్ సర్కిల్ కార్యాలయ నిర్వహణ
భయాందోళనలో సిబ్బంది
ఫర్నీచర్, స్టేషనరీ లేని దుస్థితి
ఎస్ఈ కోసమే ఛాంబర్, అటెండర్
అడ్డదిడ్డంగా డిప్యూటేషన్లు
సర్దుబాటుపై ఉద్యోగుల అసంతృప్తి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



రహదారులు, భవనాల శాఖ పునర్వవస్థీకరణలో భాగంగా వరంగల్ జిల్లా కేంద్రంగా ఆర్అండ్‌బీ ఎలక్ట్రికల్ సర్కిల్ కార్యాలయం ఏర్పడింది. పునర్వవస్థీకరణ నేపథ్యంలో కొత్త సర్కిల్ కార్యాలయాలకు సరైన భవనాలను కేటాయించక పోవడం, ఫర్నీచర్, కంప్యూటర్లు తదితర సామాగ్రిని ఏర్పాటు చేయకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. టెక్నికల్ ఉద్యోగుల పదోన్నతుల కోసమే రాష్ట్ర ప్రభుత్వం శాఖను పునర్వవస్థీకరణ చేశారన్న ప్రచారం వుంది. ఈ పునర్వవస్థీకరణతో టెక్నికల్ సిబ్బందికి పదోన్నతులు లభించగా, నాన్ టెక్నికల్ సిబ్బందికి సర్దుబాట్లు, బదిలీల్లో అన్యాయం జరిగిందనే భావనలో వున్నారు. ఆర్అండ్‌బీ ఎలక్ట్రికల్ సర్కిల్‌ను రెండుగా విభజించి ఒకటి వరంగల్, మరొకటి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేశారు. జీవో నెంబర్ 13,14లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 ఏప్రిల్ 23వ తేదీన విడుదల చేశాయి. ఈ ఆదేశాల మేరకు ఆర్అండ్‌బీ ఎలక్ట్రికల్ నూతన సర్కిల్ కార్యాలయంతో పాటు డివిజన్ కార్యాలయాన్ని వరంగల్‌లో ఏర్పాటు చేశారు. వరంగల్ కేంద్రంగా ఏర్పాటు చేసిన ఆర్ అండ్ బి ఎలక్ట్రికల్ ఎస్ఈ కార్యాలయం 21 జిల్లాల పరిధికి విస్తరించి వుంది. ఈ కార్యాలయాన్ని కాలం చెల్లిన భవనంలో ఏర్పాటు చేయడంతో పెచ్చులూడిపోతున్న పరిస్థితిలో ఉద్యోగులు, సిబ్బంది భయాందోళనతో విధులను నిర్వహిస్తున్నారు. తాజాగా సిబ్బంది విధుల్లో వుండగానే పెచ్చులూడి కిందపడడంతో తృటిలో ప్రాణాపాయం తప్పింది. దీంతో ఈ కార్యాలయాన్ని ఆర్అండ్‌బీ ఉద్యోగుల అసోసియేషన్ కార్యాలయానికి మార్చారు. కార్యాలయాన్ని మార్చారే కానీ అందులో ఫర్నీచర్ లేకపోవడంతో వేతనాల బిల్లులు చేయాలంటే పక్కనున్న డివిజన్ కార్యాలయం సిబ్బందిని బతిమాలుకొని పనులు చేసుకునే దుస్థితి నెలకొంది. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వమే రహదారులు, భవనాల శాఖను పునర్వవస్థీకరించారు.

పెచ్చులూడిన భవనంలో వరంగల్ ఎలక్ట్రికల్ సర్కిల్ ఏర్పాటు

రహదారులు, భవనాల శాఖ పునర్వవస్థీకరణలో భాగంగా వరంగల్ జిల్లా కేంద్రంగా ఆర్అండ్‌బీ ఎలక్ట్రికల్ (ఎస్ఇ) సర్కిల్‌ను ఏర్పాటు చేశారు. కొత్తగా సూప రింటెండెంటింగ్ ఇంజనీర్‌గా అరుణ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. 21జిల్లాల పరిధి వున్న కార్యాలయానికి సరైన భవనం కేటాయించకపోవడం గమనార్హం. హన్మకొండలో కాలం చెల్లిన భవనంలో ఎస్ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ భవనం చాలా పురాతనమైనది కావడమే కాకుండా లోపల స్లాబ్ పెచ్చులూడిపోతుండడంతో ఉద్యోగులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పని చేస్తున్నారు. ఇదే క్రమంలో తాజాగా పెచ్చులూడి ఉద్యోగి పక్కనే పడడంతో తృటిలో ప్రాణాపాయం తప్పింది. ఉద్యోగుల ఆందోళన నేపథ్యంలో ఈ ఎస్ఇ కార్యాలయాన్ని సమీపంలోని ఆర్ అండ్ బి ఉద్యోగుల అసోసియేషన్ భవనంలోకి తాత్కాలికంగా మార్చారు. తాత్కాలికంగా మార్చారే కాని ఎస్ఈ మాత్రం ఆ పాత భవనంలోనే పని



చేస్తున్నట్లు సమాచారం. ఇందుకు ఎస్ఈకి ఒక ప్రత్యేక ఛాంబర్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడ ఒక అటెండర్, ఎస్ఈ వచ్చినా, రాకున్నా విధుల్లో వుండాల్సి రావడం గమనార్హం.

ఫర్నీచర్ లేని దుస్థితి

వరంగల్ జిల్లాకేంద్రంగా నూతనంగా ఏర్పడ్డ ఆర్ అండ్ బి ఎలక్ట్రికల్ సర్కిల్ కార్యాలయంలో ఫర్నీచర్, కంప్యూటర్లను ఎస్ఈ సమకూర్చలేకపోయారు. దీని పక్కనే ఏర్పాటయిన ఎలక్ట్రికల్ డివిజన్ కార్యాలయంలో కొత్తగా వచ్చిన ఇఇ ఫర్నీచర్, కంప్యూటర్లను ఏర్పాటు చేయించు కోవడం గమనార్హం. ఇఇ డివిజన్ కార్యాలయంలో ఫర్నీచర్, కంప్యూటర్లను సమకూర్చుకుంటే, ఎస్ఇ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేయించుకోలేక పోవడం పట్ల ఉద్యోగులు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. ఎలక్ట్రికల్ ఎస్ఇ కార్యాలయాన్ని తాత్కాలికంగా ఆర్అండ్‌బీ అసోసియేషన్ భవనానికి మార్చినా ఇక్కడ ఉద్యోగులకు ఎలాంటి ఫర్నీచర్‌ను, కంప్యూటర్లను ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. టేబుల్స్, కుర్చీలు, కంప్యూటర్లు ఏమి లేకపోవడంతో కార్యాలయం పనిని పక్కనున్న డివిజన్ కార్యాలయానికి వెళ్లి అక్కడి సిబ్బందిని బతిమలాడి పనులు చేసుకుంటున్న దుస్థితి ఏర్పడింది. ఎస్ఈ అరుణ్ కుమార్ సమస్యను పరిష్కరించడానికి ఎలాంటి కృషి చేయకపోవడం గమనార్హం.

అడ్డదిడ్డంగా డిప్యూటేషన్లు, పదోన్నతులు, బదిలీలు

ఆర్అండ్‌బీ పునర్వవస్థీకరణ నేపథ్యంలో సర్కిల్‌లు, డివిజన్‌లు, సబ్ డివిజన్‌లు, సెక్షన్‌లలో ఉద్యోగులకు ఎలాంటి ఛాన్స్ ఇవ్వకుండానే నేరుగా జీవోల ద్వారా జూనియర్లను పెద్ద సంఖ్యలో వివిధ కార్యాలయాలకు సర్దుబాటు చేయడం పట్ల ఉద్యోగులు, నాన్ టెక్నికల్ సిబ్బంది తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ పునర్వవస్థీకరణతో టెక్నికల్ సిబ్బందికి లబ్ది జరిగిందే తప్పా నాన్ టెక్నికల్ సిబ్బందికి లబ్ది జరిగింది లేదన్న అభిప్రాయాలున్నాయి. వరంగల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ అండ్ బి ఎలక్ట్రికల్ ఎస్ఇ కార్యాలయంలో ఎస్ఇ, ఇఇ, డిఇలు పదోన్నతులపై రావడం గమనార్హం. మినిస్టీరియల్ సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వారి ప్రమేయం లేకుండానే లోకల్ క్యాడర్‌కు చెందిన ఉద్యోగులను ఇతర జిల్లాలకు బదిలీ చేయడం జరిగింది. ఈ అన్యాయంపై ప్రశ్నించినా ఉన్నతాధికారులు పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే వరంగల్ ఆర్ అండ్ బి ఎలక్ట్రికల్ డివిజన్ కార్యాలయంలో నలుగురు డిప్యూటేషన్‌పై పని చేస్తున్నారు.

ఎండినా..ధాన్యం కొనుగోలుకు పేచీలు

మార్కెట్‌లో రోజుల తరబడి పడిగాపులు..
విసిగి వేసారి చివరకు దళారులుకు..
ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-నర్సంపేట



ధాన్యం కొనుగోలుకు అడుగడుగునా రైతులు ఆటంకాలు ఎదుర్కొంటున్నారు. బంగళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో ఇటీవల కురుస్తున్న అడుపాదడుపా వర్షాలతో ఆరబోసిన ధాన్యం ఎండబెట్టడం కష్టతరంగా మారింది. పగలు ఎండినా రాత్రి వర్షం, తేమ వాతవరణం వల్ల ధాన్యం కొనుగోలుకు ఆటంకాలు ఎదురైతున్నాయి. ఆరబోసిన ధాన్యం ఎలాగోలా ఎండబెట్టినా తేమా ఉందని కారణం చూపి కొనుగోలుకు నిరాకరిస్తున్నారు. పౌర సరఫరా శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖలు సమన్వయం చేసుకొని రైతుల వద్ద ధాన్యం వెనువెంటనే కాంటాలు పెట్టి కొనుగోలు చేయాల్సి ఉంది. నర్సంపేట డివిజన్‌లో 71ఐకేపీ, ఎఫ్‌పీవో కొనుగోలు సెంటర్‌లను ఏర్పాటు చేశారు. మహిళ, రైతు సంఘాల పేరిట కొందరు కొనుగోలు సెంటర్‌లను చేజిక్కించుకొని ధాన్యం వ్యాపారం చేస్తున్నట్లు విమర్శలు వినబడుతున్నాయి. ధాన్యం 13శాతంపైనే తేమా ఉన్నా కొనుగోలుకు నిరాకరిస్తున్నారని, క్వింటాకు 8కిలోల తరగు పేరిట కోత విధిస్తున్నారని పలువురు రైతులు వాపోతూ చెప్పారు. వేలాదిగా పెట్టుబడులు పెట్టి సన్నధాన్యం సాగు చేస్తే ఇన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నర్సంపేట డివిజన్‌లో ఈ వానాకాలంలో ప్రభుత్వం బోనస్ ప్రకటనతో 61,600 వేల సాగు విస్తీర్ణంలో ఎకరాలలో దాదాపు 99శాతం సన్న రకం ధాన్యాన్ని పండించారు. నిరవధిక వర్షాల కారణంగా ఎకరాకు 15క్వింటాల పైగా రావాల్సిన దిగుబడి కాస్తా 12నుంచి 10క్వింటాలకు పడిపోయిందని రైతులు చెప్పారు. పౌర సరఫరాల సంస్థ 2.40లక్షల టన్నుల ధాన్యం సేకరించేందుకు లక్ష్యం కాగా 46వేల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. ఇప్ప టికే కోతలు మొత్తాంగానూ దగ్గరపడ్డాయి.. రైతులు ధాన్యం అమ్మకానికి తీసుకరాగా మార్కెట్‌లో తేమా పరిశీల చేసిన వెంటనే కొనుగోలు చేయాల్సి ఉంది.

టోకెన్లు, గన్నీ సంచులు ఇవ్వడంలోనూ జాప్యం

టోకెన్‌ల జారీలో గన్నీ సంచులను ఇవ్వడం ఆపై కాంటాలు పెట్టడంలోనూ జాప్యం చేస్తున్నారని రైతులు తెలిపారు. అధిక తేమ ఉందని, తరుగు పేరిట నానా రకాల కొర్రీలు కొనుగోలుకు నిరాకరిస్తున్నారు. రోజుల తరబడి ఆరబోసి కంటికి రెప్పలా కాపాడుకోవడానికి తిప్పలు పడినా చివరకు నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సన్న రకం ధాన్యంపై క్వింటాకు రూ.2,300లు ఉండగా ప్రభుత్వం రూ.500లు బోనస్‌గా ఇస్తుంది. ఈ ప్రకారంగా చూసినా క్వింటాకు రూ.2,800లు రావాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే రైస్ మిల్లర్‌ల చెప్పుచేతల్లో కొనుగోలు సెంటర్‌ల ఏజన్సీలు వ్యవహరిస్తూ ఈ కొర్రీలతో నిరాకరిస్తున్నారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి.

విసిగి వేసారి చివరకు దళారులకు...

విసిగి వేసారి చివరకు దళారులకు క్వింటాకు రూ.2500ల నుంచి 2600లకు కట్టబెట్టాల్సి వస్తుందని ద్వారకపేటకు చెందిన పలువురు రైతులు వాపోయారు. వ్యవసాయ మార్కెట్‌లో ఏరువాక కొనుగోలు కేంద్రంలో ఇప్పటి వరకు 15వేల బస్తాలను మాత్రమే కొనుగోలు చేశారు. దీంతో పాటు సమీప ఖానాపురం సబ్ మార్కెట్ యార్డులోనూ ఇదే పరిస్థితే కన్పిస్తుంది. కొనుగోలు సెంటర్ ఏజన్సీలను కొందరు దళారులు కైవసం చేసుకొని పెట్టుబడి లేని వ్యాపారం చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే పౌర సరఫరాల సంస్థ చేయాల్సిన కొనుగోళ్లు కాస్తా ప్రయివేటు వ్యాపారుల చేతికి వెళ్లడం వల్ల కొద్ది రోజుల్లో ఓపెన్ మార్కెట్‌లో బియ్యం ధరలు మండిపడే అవకాశం లేకపోలేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రూ.క్వింటాకు బియ్యం ధర 6000 నుంచి 6500ల వరకు పాత బియ్యం రూ.7 వేలు పలుకుతుండగా మరి కొద్ది రోజుల్లో క్వింటాకు 8వేలకు ఎగబాకే అవ కాశాలు లేకపోలేదని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పౌర సరఫరాల సంస్థచే ధ్యాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

పాకాల ఆయకట్టుకు పూర్తి తైబందీ ఖరారు

-చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం
-సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ-ఖానాపురం



ధాన్యగార కేంద్రంగా పేరు గాంచిన పాకాల ఆయకట్టు తైబందీని ఆదివారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధికారులతో కలిసి ఖరారు చేశారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందించేలా, పూర్తిస్థాయి తైబందీని ఖరారు చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని వెల్లడించారు. కాలువల మరమ్మత్తులు చేయిస్తామని,రైతులు నిర్ణీత సమయంలో పంట చేతుకు అందేలా ప్రణాళికల రూపొందించుకోవాలని సూచించారు. పాకాల సరస్సు తూముల మరమ్మత్తులు రబీ సీజన్ అనంతరం పూర్తి చేస్తామన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు రైతులకు సహకరించి ఇబ్బందులు తలెత్తకుండా రబీ సీజన్ సరిపడా నీటిని అందించాలని ఆదేశించారు. ఎగువ స్థాయి, దిగువ స్థాయిలో ఉన్న రైతులు ఐక్యమత్యంగా ఉండి నీటిని పొదుపుగా వాడుకొని కింది స్థాయి వరకు నీరు మళ్లించేలా సహకరించుకోవాలని సూచించారు. రైతు పక్షాన ప్రభుత్వం ఉంటుందని, రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందనితెలిపారు. ఎమ్మెల్యే వెంట నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, ఆర్డీవో ఉమారాణి, తాసిల్దార్ కిరణ్ కుమార్‌లతో పాటు నీటి పారుదల శాఖ అధికారులు , నాయకులు ఉన్నారు.

తాలు, తరుగు పేరుతో ఇబ్బందులకు గురి చేయొద్దు

ధాన్యాన్ని కొనుగోలు చేసే సమయంలో తాలు, తేమ పేరుతో పలు ఆంక్షలు విధించి రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సహకరించాలని కోరారు. అత్యాధునిక తేమశాతాన్ని పరిశీలించే పరికరాలను కొనుగోలు చేయాలని ఆర్డీవో ఉమారాణి ఆదేశించారు. శుద్ధి చేసిన ధా న్యాన్ని కొనుగోలు కేంద్రాలకు రైతుల తరలించాలని, ప్రభుత్వ నిబంధనలకు రైతులు కట్టుబడి ఉండాలని కోరారు. అనంతరం రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, కాంగ్రెస్ పార్టీ వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి తక్కలపల్లి రవీందర్రావు, ఆర్డీవో ఉమారాణి, తాసిల్దార్ కిరణ్ కుమార్, రైతులు ఉన్నారు.



రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు అమూల్య

అభినందించిన ప్రిన్సిపాల్ అపర్ణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలకు చెందిన ఎం అమూల్య రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ అపర్ణ ఆదివారం తెలిపారు. ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన కబడ్డీ పోటీల్లో అమూల్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి మహిళ కబడ్డీ పోటీలకు ఎన్నికైనట్లు తెలిపారు. కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమే అని అన్నారు. అనంతరం అమూల్యను, పిడి స్రవంతి, పిఈటి మమతలను ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అభినందించారు.



'విజ్ఞాన భారతి'కి స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు

నవతెలంగాణ-కాశిబుగ్గ

నగరంలోని లేబర్ కాలనీలోనిశ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్‌కు బెస్ట్ స్కూల్ కేటగిరీలో స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు 2024-25 లభించినట్లు ఆదివారం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్‌రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాదులో జరిగిన అవార్డు వేడుకల్లో బెస్ట్ స్కూల్ బెస్ట్ యాక్టివిటీ కేటగిరీలో తమ పాఠశాలకు స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు అందించినట్లు తెలిపారు. అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, రాబోయే రోజుల్లో విద్యార్థుల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. తమ సేవలను గుర్తించి అవార్డు అందజేసిన నిర్వాహకులకు శశిధర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



కార్యకర్త నాగెల్లి సురేష్‌కు పరామర్శ

పద్మశాలి సంఘం జాతీయ నాయకులు ఈగ మల్లేశం

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట పట్టణానికి చెందిన రజక సంఘం కార్యకర్త నాగెల్లి సురేష్ అనారోగ్యానికి గురికావడంతో విషయం తెలుసుకున్న కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్, పద్మశాలి సంఘం జాతీయ నాయకులు ఈగ మల్లేశం ఆదివారం పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ పరామర్శలో వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ కక్కే సారయ్య, సీనియర్ నాయకులు సిలువేరు కుమారస్వామి, వర్ధన్నపేట కౌన్సిలర్ తోటకూరి రాజమణి, నాయకులు తుమ్మల యాకయ్య, కరిమిళ్ళ సంపత్ రావు, సిలువేరు రాజు, రాజాలు, మహేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2

హనుమకొండ

సోమవారం | డిసెంబర్ 9, 2024 | www.navatelangana.com



ఎమ్మెల్యే రేవూరిని కలిసిన దామెర రాజు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని హౌజుబుజుర్గు గ్రామానికి చెందిన దామెర రాజు ఇటీవల కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఆన్లైన్ ఎన్నికల్లో పరకాల అసెంబ్లీ యూత్ జనరల్ సెక్రెటరీగా దామెర రాజు గెలుపొందారు. ఈ సందర్భంగా రాజు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తన గెలుపుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతాని కృషి చేయాలని, యువకుల సమస్యలపై వారికి తోడుగా ఉండాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాజుకు సూచించారు. ఎమ్మెల్యేని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని గూడెప్పాడ్ గ్రామానికి చెందిన ఎండీ సలీం తండ్రి అనారోగ్యంతో ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న సలీమ్ ఆత్మకూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2013-14పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆత్మకూరు యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తనుగుల సందీప్ ఆధ్వర్యంలో ఆదివారం సలీం తండ్రికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.అనంతరం సలీం కుటుంబ సభ్యులకు రూ.16వేల ఆర్థికసాయం అందజేశారు.



రేషన్ బియ్యం స్వాధీనం

నవతెలంగాణ-హసన్‌పర్తి

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని హసన్‌పర్తి పోలీస్‌లు మండల కేంద్రంలో ఆదివారం పట్టుకున్నారు. హుజురాబాద్‌కు చెందిన మొటం మధుకర్, మడికొండకు చెందిన పసునుటి భాస్కర్ రేషన్ బియ్యాన్ని అక్రమంగా ప్రజల వద్ద నుండి తక్కువ ధరకు సేకరించి,కోళ్ల ఫారాల వద్దకు తీసుకుని వెళ్లి ఎక్కువ ధరకు అమ్మి లబ్ది పొందుతున్నారు. వీరిద్దరి వద్ద నుండి 23 క్వింటాళ్ల రేషన్ బియ్యం సుమారు రూ.36800 విలువ గల రేషన్ బియ్యం పట్టుకుని, రేషన్ బియ్యం తరలిస్తున్న మహీంద్రా బొలెరో వాహనం, ఆటో రిక్షాను హసన్‌పర్తి పోలీస్‌లు స్వాధీనపర్చుకుని కేసు నమోదు చేసినట్టు సీఐ చేరాలు, ఎస్ఐ దేవేందర్ తెలిపారు.



ఎస్సారెస్పీ కాలువలో ఇసుక లారీ బోల్తా

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్ గ్రామ శివారు వద్ద ఇసుక లారీ ప్రమాదవశాత్తు అదుపు తప్పి ఎస్ఆర్ఎస్పి కెనాల్‌లో బోల్తా పడింది. ఆదివారం తెల్లవారు జామున కాళేశ్వరం నుండి సంగారెడ్డి వైపు ఇసుక లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడిపోయింది. ప్రమాదంలో లారీ పూర్తిగా నుజ్జునుజ్జు కాగా లారీ డ్రైవర్ ఉప్పరి యాదయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న ఎల్కతుర్తి 108అంబులెన్సు సిబ్బంది ఈఎంటి విద్యాసాగర్, పైలెట్ ఆరూరి రాజు క్షతగాత్రుడికి ప్రథమచికిత్స చేసి, వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న హసన్ పర్తి పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చేరాలు తెలిపారు.



బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-ఐనవోలు

ఐనవోలు మండలం వనమాల కనపర్తి గ్రామంలో తంపుల రవికుమార్ గుండెపోటుతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మానుపాటి రాజు, ఉపాధ్యక్షులు రిపిక వినయ్, ఎల్లస్వామి, ప్రవీణ్, వినయ్ కుమార్, రవి,రిపిక కోమలు, నోముల కుమార్,ఎండీ రహీం, పోలేపాక వెంకస్వామి మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



శశాంక్‌కు ఎమ్మెల్యే నాయిని సన్మానం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ఇస్రో ట్యూటర్‌కు ఎంపికైన భూపతి శశాంక్‌ను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యుక్త వయసులో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఇస్రో శాస్త్ర విభాగంలో ట్యూటర్‌గా ఎన్నికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ దృష్టికి తీసుకువెళ్లి పరిశోధన పరమైన సహాయసహకరాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమలో ఎమ్మెల్యేతో పాటు పీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి పడిపూజ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అయ్యప్ప స్వామి పడిపూజ హనుమకొండ లోని ఎక్సైజ్ కాలనీ డీఈ రవికిరణ్ గురుస్వామి స్వగృహంలో మహా పడిపూజ బ్రహ్మశ్రీ వెల్ది ప్రదీప్‌శర్మ కరంలచే అంగరంగ వైభవంగా మహాద్భుతంగా అయ్యప్ప స్వాముల భజనలతో జరిగింది. ఈ కార్యక్రమంలో 53కార్పొరేటర్ సోద కిరణ్ కన్య స్వామి, కార్పొరేటర్ సునీల్, వీరస్వామిగౌడ్, తదితర స్వాములు పాల్గొన్నారు.

బ్రాహ్మణపెల్లి గ్రామస్తులకు దుప్పట్ల పంపిణీ

నవతెలంగాణ-ఆత్మకూరు



లయన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి సహకారంతో బ్రాహ్మణపెల్లి గ్రామస్తులకు దేశాయి ఆత్మకూర్ లయన్ ప్రెసిడెంట్ రేవూరి దేవేందర్‌రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లైయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని, చలికాలం సందర్భంగా పేద వద్దులకు దుప్పట్లు పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో లైయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి లయన్ పాపని రవీందర్, కోశాధికారి లయన్ నాగబండి శివప్రసాద్, లయన్ టి సత్యనారాయణ, లయన్ పోరెడ్డి బుచ్చిరెడ్డి, లయన్ పోలు రాజేష్‌కుమార్, లయన్ ఏరుకొండ రవీందర్, లయన్ బాదం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-సుబేదారి



దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు సిహెచ్ రవీందర్‌రాజు అధ్యక్షతన జరిగిన జిల్లా మహాసభలో ఆయన మాట్లాడారు.ఉపాధ్యాయుల జీపిఎఫ్, టిఎస్జిఎల్ఐ, సరెండర్ బిల్లులు, వేతన బిల్లులు చాలా కాలంగా పెండింగ్లో ఉన్నాయని, దీంతోఉపాధ్యాయులు మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, అధ్యాపక పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని, సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రధానోపాధ్యాయుల పదోన్నతులను నిర్వహించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు విడతల కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలఅన్నారు. పి ఆర్ సి కమిటీ నివేదికను వెంటనే తెప్పించుకుని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడిచిందని, యూనివర్సిటీలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేల్ ప్రకటించాలని, గురుకుల పాఠశాలల పని వేళలు మార్చాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని కోరారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఐదుగురు ఉపాధ్యాయులను నియమించాలని, ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలని, ఖాళీగా ఉన్న పోస్టులలో పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి ,టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బద్దం వెంకటరెడ్డి మురళీకృష్ణ, జిల్లా ఎన్నికల పరిశీలకులు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్, సి సుజన్ ప్రసాదరావు, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు సదానంద్, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక సంపాదక వర్గ సభ్యురాలు విద్యాదేవి, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా రాజారాం, జిల్లా కోశాధికారి డి కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శులు సి ఎస్ ఆర్ మల్లిక్ ,కే .మోజెస్ ,సిహెచ్ లింగారావు, పి చంద్రయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కే సదానందం, సభ్యులు మెరుగు ప్రసన్న, జి భాస్కరరావు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా అంబరాన్నంటేలా వేడుకలు

జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అంబరాన్ని అంటేలా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ జిల్లాకు రానన్ని నిధులను ఉమ్మడి వరంగల్ జిల్లాకు సీఎం రేవంత్‌రెడ్డి మంజూరు చేశారని తెలిపారు. సమిష్టి కృషి వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్యకర్తల కృషితోనే ఏర్పడిందన్నారు.

సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మాజీ సర్పంచుల డిమాండ్

నవతెలంగాణ-నడికూడ



గతంలో గ్రామాలలో అభివద్ధి చేసిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నడికుడ గ్రామ మాజీ సర్పంచ్ ఊర రవీందర్‌రావు మాట్లాడుతూ సోమవారం అసెంబ్లీకి చేరుకొని మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాలలో పలు అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇవ్వక, వడ్డీలకు తెచ్చిన అప్పులు చెల్లించలేక వేధింపులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది సర్పంచులు అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భాలు నెలకొంటున్నాయని, గ్రామాల అభివృద్ధికి తెచ్చిన అప్పులు తీర్చలేక మాజీ సర్పంచుల కుటుంబాలు చిన్నాభిన్నమయ్యే పరిస్థితుల్లో ఉన్నాయని ఆరోపించారు. సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఈ నెల 14,15న మానవ హక్కుల వేదిక రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ఈ నెల 14, 15వ తేదీల్లో అనంతపురం జిల్లా కేంద్రంలో జరిగే నిర్వహించనున్న మానవ హక్కుల వేదిక రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఉమ్మడి జిల్లా బాధ్యులు కోరారు. ఆదివారం హనుమకొండలోని అంబేద్కర్ సర్కిల్‌లో మానవ హక్కుల వేదిక పదో రాష్ట్ర మహాసభల సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బాదావత్ రాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి టి. హరికష్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు అదునూరి యాదగిరి, ప్రధాన కార్యదర్శి వి.దిలీప్, ఉపాధ్యక్షురాలు జి. పద్మజ, సహాయ కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.



లార్డ్స్ వృద్ధాశ్రమంలో అన్నదానం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భీమారం పలివెల్పుల లార్డ్స్ వృద్ధాశ్రమంలో ఆర్మ్‌ఫోర్స్ ఫ్లాగ్ డే సందర్భంగా రెటైర్డ్ ఆర్మీ 28ఏడీ రేంజ్మెంట్ మాజీ సైనికుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానకార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. మాజీ సైనికులు సరిహద్దుల్లో సేవలందించి సామజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఎమ్మెల్యే నాయిని అభినందనలు తెలిపారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ ముస్తాక్ నేహాల్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



హన్మకొండ 58వ డివిజన్ చెందిన మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ గతంలో డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, యూత్ కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ అసెంబ్లీ కార్యదర్శిగా పని చేసారు. ప్రస్తుతం టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్చార్జిగా పని చేస్తున్నారు.ఈ సందర్భంగా మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు, టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు. సోషల్ మీడియా వారియర్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



ఏసీపికి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-నడికూడ

పరకాల ఏసీపీగా బాధ్యత స్వీకరించిన చిర్ర సతీష్‌బాబును ఆదివారం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఏసీపి కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పర్నెం తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొజ్జం రమేష్, మాజీ జెడ్పిటిసి సభ్యులు బొల్లె బిక్షపతి, పులిగిల్ల మాజీ సర్పంచ్ సదానందం, చిగురుమామిడి రవికుమార్, పెండ్యాల విక్రమ్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పశ్చిమ ప్రజా విజయోత్సవ సభ కార్యకర్తలకు అంకితం

ఏడాది కాలంలో అన్ని రంగాల్లో అభివృద్ధి

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నయింనగర్



ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలి ఏడాది విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం హనుమకొండ ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం ఆవరణలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పశ్చిమ ప్రజా విజయోత్సవ సభను ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఈ విజయోత్సవ సభ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అంకితమన్నారు. సంవత్సర కాలంలో అన్ని రంగాల్లో నగరాన్ని అభివృద్ధి చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి చెప్పుకోవాల్సిన అవసరం ఉందని సగర్వంగా తెలియజేసేందుకే ఈ విజయోత్సవ సభ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కొందరికి నోటి దురద వలన ఓపిక పట్టే పరిస్థితి లేక అవాక్కులు చేస్తున్నారని, తనను వ్యక్తిగతంగా దూషిస్తే సర్దుకు పోతనని, పార్టీకి కళంకంగా వ్యవహరిస్తే సహించేది లేదనే హెచ్చరించారు. అన్ని రంగాల్లో అభివద్ధి చేసుకుంటున్న క్రమంలో ప్రతిపక్ష పార్టీ నేతలు పిచ్చి లేసినట్టు ప్రతిసారి విమర్శలలో నిమగ్నం అయితున్నారని విమర్శించారుఉ. మంత్రి సురేఖ పై మాట్లాడిన వెదవలను చెప్పులతో కొట్టాలని, మహిళ మంత్రిని పట్టుకుని ఇలాంటి మాటలు మాట్లాడితే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆరు పథకాలపై బీజేపీ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టారు. బీజేపీ పదేండ్లు కేంద్రంలో అధికారం ఉండి కూడా కాజీపేట రైల్వే డివిజన్ కోచ్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఈ విజయోత్సవ సభలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, యశస్వినిరెడ్డి, ప్రజాప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవ నియోజకవర్గ పర్యవేక్షకులు అరపెల్లి మోహన్, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామ్‌రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర హజ్ యాత్ర చైర్మన్ కుసుర్‌పాషా, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కుచన రవళి, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

జిఎస్టి పేరుతో నిరుపేదలపై భారం వేస్తున్న కేంద్రం

ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తా

రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు వారం రోజుల్లో ఇండ్ల మంజూరు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

108 అంబులెన్స్ ప్రారంభం

నవతెలంగాణ-శాయంపేట



కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, మహిళలకే ఇందిరమ్మ ఇండ్లు, మీసేవ కేంద్రాలు, కలెక్టరేట్, హాస్పిటల్లో క్యాంటీన్ నిర్వహణ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్‌లుగా బాధ్యత కల్పిస్తూ మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్ళు, మహిళల బోనాలతో డిజె సౌండ్స్ నడుమ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఆరు గ్యారెంటీ పథకాలలో ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం మిగులు రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూ గ్యారెంటీ పథకాలను అమలు చేయడమే కాక 21,700 కోట్ల రుణమాఫీ ని చేసామని అన్నారు. సన్నధాన్యానికి 500 బోనస్ చెల్లిస్తున్నామని, ఉగాది నుండి రేషన్ షాపుల ద్వారా నిరుపేదలకు సన్న బియ్యం అందించనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 4 వేల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, శాయంపేట ఆత్మకూరు రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు వారం రోజుల్లో ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తానని అన్నారు. గత ఎమ్మెల్యే గాంధీనగర్లో భూములను లీజుకు తీసుకోగా, వాటిని రద్దు చేసి విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠ శాలలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇండస్ట్రీల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, అవి పూర్తయితే అందరికీ ఉపాధి లభిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం 11ఏళ్ల పాలనలో చేసిందేమీ లేదని, జిఎస్టి పేరుతో పేదలపై భారం మోపిందని విమర్శించారు. తాను పాలకుడిలా కాకుండా సేవకుడిలా పని చేస్తానని అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్య ర్థులను గెలిపించాలని కోరారు.


ఇచ్చిన హామీ మేరకు 108 వాహనం ఏర్పాటు

ఎన్నికల ముందు శాయంపేట మండలానికి 108 కేటాయిస్తానని హామీ ఇచ్చానని, ఏడాదిలోపే 108 అంబులెన్స్ సీఎం రేవంత్‌రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ సహకారంతో కేటాయించానని, ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చానని భూపాలపల్లి ఎమ్మెల్యే జిఎస్సార్ అన్నారు. శాయంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 108 అంబులెన్స్ ను జెండా ఊపి ప్రారంభించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులు ముగ్గురు మరణించారని, గోడ కూలి ఇద్దరు కూలీలు దుర్మరణం చెందినట్లు గుర్తు చేశారు. సత్వర వైద్య సేవలు అందడానికి అంబులెన్స్ అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, ఆర్డీవో కే నారాయణ, 108 ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో ఫణిచంద్ర, పి హెచ్ సి డాక్టర్ సాయికష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, నాయకులు బోనెపల్లి రఘుపతి రెడ్డి, మారపల్లి రవీందర్, పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, చల్లా చక్రపాణి, చిందం రవి, దుబాసి కష్ణమూర్తి, వెంకట రాజిరెడ్డి, కుమారస్వామి, రాజిరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, నాగరాజు, కట్టయ్య పాల్గొన్నారు.

అంతర్ జిల్లా దొంగ అరెస్ట్

నవతెలంగాణ-హసన్‌పర్తి

దేవాలయాలు, షాపులలో దొంగతనాలు చేసే అంతర్ జిల్లా దొంగను కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌లు ఆదివారం పట్టుకున్నారు. హనుమకొండ ఏసీపి దేవేందర్‌రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం నేరస్తుడు గతంలో కరీంనగర్ జిల్లాలో పలు దొంగతనాలు, మర్డర్ కేసులో జైలుకు వెళ్లినట్టు తెలిపారు. కరీంనగర్ పోలీసులు ఈ వ్యక్తిపై పీడీ యాక్ట్ పెట్టారని,నాలుగేండ్లు జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చినట్టు తెలిపారు.



తర్వాత పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి ఇటీవలనే బయటకు వచ్చాడు. నవంబర్ నెల నుంచి మొదట వర్ధన్నపేట శివారులోని పెద్దమ్మగుడి, దుర్గమ్మగుడిలో హుండీలు పగలగొట్టి నగదు దొంగిలించాడు. ఆత్మకూర్ శివాలయంలో ఉండి పగుల కొట్టి నగదు దొంగిలించినట్టు తెలిపారు. వరంగల్ రామన్నపేట వెంకటేశ్వర గుడిలో ఉండి పగలగొట్టి నగదు దొంగలించాడు. రంగసాయిపేటలో పర్నీచర్ షాప్‌లో లాకర్ పగలగొట్టి నగదు దొంగిలించాడు. పరకాల సీతారాంపురంలోని రేణుక ఎల్లమ్మ గుడిలో వెండి బంగారు ఆభరణాలు దొంగిలించాడు. భీమారం చెరువు కట్టపై ఉన్న శివాలయం, ఆంజనేయస్వామి గుళ్లలో హుండీలు పగలగొట్టి నగదు, పూజ సామాగ్రి దొంగిలించాడు. హనుమకొండ ములుగు రోడ్డు సమీపంలో విజయ డైరీ తాళం పగలగొట్టి నగదు దొంగలించాడు. ఈ దొంగతనాలన్నీ 40 రోజుల వ్యవధిలో చేసినట్టు తెలిపారు. కేసులను కేసులను ఛేదించిన కేయూసి ఇన్స్పెక్టర్ ఎస్ రవికుమార్, ఎస్ఐ లు హరిత,రవీందర్ కే యూ సి క్రైమ్ ఏఎస్సై వీరస్వామి, హెడ్ కానిస్టేబుళ్లు నర్సింగారావు, అహ్మద్ పాషా, కానిస్టేబుల్ రవి ప్రసాద్‌లను వరంగల్ పోలీస్ కమీషనర్, ఏసీపీలు ప్రత్యేకంగా అభినందించారు.

11న ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా

- జిల్లా ఉపాధి కల్పన అధికారి మల్లయ్య

నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగవకాశాలు కల్పించేందుకు ఈ నెల 11న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కిమ్స్ ఫౌండేషన్ అండ్ రిసెర్చ్ సెంటర్ హైదరాబాద్, టీఎంఎఫ్ స్మార్ట్ ప్రాజెక్ట్ కంపెనీల్లో జనరల్ డ్యూటీ అసిస్టెంట్, హాస్పిటల్ బిల్లింగ్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ చదివి 18నుంచి 29 సంవత్సరాలు ఉన్న వారు అర్హులని తెలిపారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు 3నెలల పాటు ఉచిత శిక్షణతో కూడిన భోజనం హాస్టల్ వసతి కల్పిస్తారని పేర్కొన్నారు. అర్హత ఆసక్తి గల హన్మకొండ జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడాటా లేదా రెస్యూములతో పాటు విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపిలతో ఆరోజు వరంగల్ ములుగు రోడ్డు ఐటిఐ క్యాంపస్ లో ఉదయం 11గంటలకు జరుగు జాబ్‌మేళాకు హాజరు కావాలని కోరారు. నెంబర్ 7893394393లో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి మల్లయ్య తెలిపారు.

ఇన్‌స్పైర్ రాష్ట్రస్థాయి ఎగ్జిబిట్స్‌కు గొర్లవీడు ఉన్నత పాఠశాల విద్యార్థులు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

స్థానిక శాంతినికేతన్ విద్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో గొర్లవీడు ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారు. నూతన ఆవిష్కరణతో ఈజీ డంపింగ్ డస్ట్ బిన్ ప్రదర్శించి మొదటి స్థానంలో నిలిచారు. గైడ్ టీచర్లు శంకర్రావు, రేగూరి సుభాకర్ రెడ్డిని, పాఠశాల హెడ్మాస్టర్ అనితను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదివారం అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు చెప్పారు. భావి తరాలకు ఉపయోగ పడే విధంగా ఆవిష్కరణలు చేసేటట్లు విద్యార్థులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి అందించే ప్రతి పథకాన్ని విద్యార్థులకు చేరేలా చూడాలని అన్నారు. గోర్లవీడు పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

- ఎస్ఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా జేఏసీ నాయకుడు నీలం బాబు



నవతెలంగాణ -తాడ్వాయి

రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని సీఎం ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ఎస్ఎస్(సమగ్ర శిక్ష) ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా జేఏసీ నాయకుడు నీలం బాబు కోరారు. ఆదివారం స్థానిక ఎంఈఓకు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. రెగ్యులర్ చేసే లోపు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా శాఖలో కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, ఐఈఆర్పీలు, పిటిఐలు, మెసెంజర్లు ,కేజీబీవీ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది 20 ఏండ్లుగా తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురవుతున్నారని అన్నారు. పెరిగిన నిత్యావసర ధరలతో జీవనం సాగలేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరి ష్కరించకుంటే ఉద్యామాలు ఉధృతం చేస్తామన్నారు. ఆయన వెంట సీఆర్పీలు కళ్యాణి, ఊకె రవికుమార్, నరేష్, కంప్యూటర్ ఆపరేటర్ సారయ్య, మెసెంజర్ రమేష్, పిటి ఐ స్వామి తదితరులు ఉన్నారు.



ఆత్మరక్షణ, ఉద్యోగ అవకాశాలకు తైక్వాండో

జిల్లా టైక్వాండో అసోసియేషన్ చైర్మన్ గండ్ర హరీష్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తైక్వాండో క్రీడ ఆత్మరక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలలో ఉపయోగపడుతుందని జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా తైక్వాండో అసోసియేషన్ సెక్రటరీ కొల్లోజు దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం తైక్వాండో బెల్ట్ గ్రీటింగ్ టెస్ట్ నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ క్రీడ ద్వారా 2శాతం రిజర్వేషన్ స్పోర్ట్స్ కోటా ఉంటుందని చెప్పారు. ఇది యువతకు పై చదువులకు ఉద్యోగ అవకాశాలకు ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకల్ప ప్రైమ్ స్కూల్ ప్రిన్సిపల్ మూర్తి, తైక్వాండో అసోసియేషన్ వరంగల్ జిల్లా సెక్రెటరీ తిరుపతి, జయశంకర్ జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని వివిధ పాఠశాలలో సీఎం కప్-2024 పోటీలు 2వ రోజు ఆదివారం అంగరంగ వైభవంగా కొనసాగాయి. క్రీడల పట్ల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి ప్రతిభను కనబరుస్తున్నారు. పాఠశాలల పీఈటీలు విద్యార్థులకు క్రీడల్లో పలు సూచనలు ఇస్తున్నారు.



ప్రజా ప్రభుత్వంపై బురదజల్లేందుకు యత్నం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాజయ్య, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు దండు రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజా ప్రభుత్వంపై ప్రతి పక్షాలు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని, దొరల పార్టీ బీఆర్ఎస్‌లో ఉన్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బహుజన వాది అంటే ప్రజలు నమ్మరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ ఆరోపించారు. ఆదివారం వారు మండలంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాదికే పెద్దపల్లి,భూపాలపల్లి జిల్లాలతోపాటు మంథని నియోజకవర్గ అభివృద్ధికి వేల కోట్ల నిధులు తెచ్చిన ఘనత ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుదేన్నారు. నాలుగేళ్ల ఎమ్మెల్యేగా,ఐదేళ్ల జెడ్పి చైర్మన్ గా పదేళ్ల అధికారంలో చేలాయించి,అభివృద్ధి కార్యక్రమాల పేరుతో మట్టి,ఇసుక దందాల్లో కోట్ల రూపాయలు దోచుకొని, తెలంగాణ,మహారాష్ట్ర, ఛత్తీష్‌ఘడ్ రాష్ట్రాల్లో వందల ఎకరాల భూముల్లో ఫామ్ హౌస్‌లు కట్టుకున్న ఘనత పుట్ట మధుకర్‌కే దక్కుతుందని ఆరోపించారు. మచ్చలేని మహానాయకుడు మంత్రి శ్రీధర్‌బాబుపై ఓటమి పాలైన మధు జీర్ణించుకోలేక బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సరిగ్గా ఏడాది లోపే మంథని నుండి శివారం గోదావరి మీద బ్రిడ్జికి రూ.121 కోట్లు ,కొయ్యూర్ నుండి బస్వాపూర్ రోడ్డుకు రూ.20 కోట్లు, ధన్వాడ నుండి గుమ్మల్లాపెల్లి రోడ్డు రూ.15 కోట్లు,ఖానపూర్ నుండి ఎల్ మడుగు రూ.7 కోట్లు, రామగిరిఖిల్లా అభివృద్ధికి రూ.5 కోట్లు.. దాదాపు వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేసిన ఘనత మంత్రి శ్రీధర్‌బాబుదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, జిల్లా కార్యదర్శి జంపయ్య, తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలోనూ సన్నాలే..!

- జైశ్రీరామ్, ఆర్ఎన్ఆర్ రకాల సాగుకు మొగ్గు వచ్చే సీజన్‌కు కూడా బోనస్.... !
- దొడ్డు రకం జోలికి పోని రైతాంగం

నవతెలంగాణ-మల్హర్‌రావు

'బోనస్' ప్రభావం వరి సాగులో మార్పులు తెచ్చింది. గత సీజన్‌లో సాగు చేసిన సన్న రకాలకు క్వింటాల్‌కు రూ. 500 చొప్పున బోనస్ ఇవ్వడంతో 'యాసంగి' సీజన్‌లో కూడా సన్నాలే సాగు చేయాలని రైతులు నిర్ణయానికి వచ్చారు. గతేడాది వరకు దొడ్డు రకాలు ఎక్కువగా సాగు చేసిన రైతులు ప్రభుత్వం అందిస్తున్న బోనస్‌తో సన్నాల వైపు మళ్లారు. ప్రభుత్వం కూడా సన్న రకాల సాగునే ప్రోత్సహించడంతో రైతులు దొడ్డు రకాలు వేసేందుకు ఆసక్తి చూపడం లేదు. యాసంగి పంటకు కూడా బోనస్ ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటన చేయడంతో వరినార్లు పోసే రైతులు పూర్తిగా సన్నాలే పోస్తున్నారు. విత్తన దుకాణాల్లో, సీడ్స్ కంపెనీల్లో ఎక్కువగా సన్న రకాల విత్తనాలనే కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వానికే విక్రయించి బోనస్ పొందాలనే ఉద్దేశంతో విత్తన వ్యాపారులతో ఒప్పందాలను సైతం తగ్గించారు.

యాసంగి సీజన్‌లో మల్హర్‌రావు మండలవ్యాప్తంగా రైతులు 8,765 ఎకరాల్లో వరి సాగు చేస్తారని వ్యవ సాయ శాఖ అంచనా వేసింది. బోనస్ ప్రభావంతో ఇంతకు మించి కూడా సాగయ్యే పరిస్థితి ఉంది. సన్నారకాల సాగులో అధికంగా జైశ్రీరామ్, ఆర్ఎస్ఆర్, బిపిటి, గంగా కావేరి, తెలంగాణ సోనా రకం విత్తనాలు కొనుగోలు చేసి మండల వ్యాప్తంగా నార్లు పోస్తున్నారు.

ముందస్తుగా యూరియా కొనుగోలు..

సీజన్ మొదలైందో లేదో రైతులు యూరియా, డీఏపీ బస్తాలను ముందస్తుగానే కొనుగోలు చేసి నిల్వ చేసి పెట్టుకుంటున్నారు. ఇటీవల పంజాబ్, హరియాణా, యూపీ రాష్ట్రాల్లో డీఏపీ కొరత ఏర్పడడంతో రైతులు అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు. యాసంగి సీజన్‌కు వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, పీఏసీఎస్ సొసైటీ, దుకాణాల వద్ద కలిపి ప్రస్తుతం 500 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంది. అలాగే డీఏపీ 400 మెట్రిక్ టన్నులకు గాను వంద మెట్రిక్ టన్నులు నిల్వ ఉంది. ఎరువుల విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని, అవసరానికి సరిపడా మాత్రమే కొనుగోలు చేసి తీసుకెళ్లాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.



శాస్త్రీయ వైఖరులు పెంపొందించుకోవాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యార్థులు శాస్త్రీయ వైఖరులను పెంపొందించుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు విద్యార్థులకు సూచించారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శాంతి నికేతన్ హైస్కూల్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి ముద్ధమల్ల రాజేందర్ అధ్యక్షతన జరుగుతున్న జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై మాట్లాడారు. సత్యాన్వేషణ అనేది సైన్స్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. రెండు రోజులపాటు ఇక్కడ నిర్వహించిన సైన్స్ ఫెయిర్ అందరి సహకారంతో పూర్తి స్థాయిలో విజయవంతమైందన్నారు. స్వయంగా తాను చూసిన అనేక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని అన్నారు. తన నియోజకవర్గ నిధుల నుండి రూ.6కోట్లు పాఠశాల అభివృద్ధికి కేటాయించినట్టు చెప్పారు. ప్రతి విద్యార్థి లక్ష్య సాధనకు కృషి చేయాలని అన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అం దజేశారు. జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, వివిధ సైన్స్ ఫెయిర్ శాఖల కన్వీనర్లు, సభ్యులు, ఉపాధ్యా య సంఘం భాధ్యులు, మందల రవీందర్‌రెడ్డి, శన గరపు భద్రయ్య, పాశం సంజీవరెడ్డి, వేముల ప్రభా కర్, దేవానాయక్, లక్ష్మణ బాబు, ఉప్పలయ్య, వెంకటరాజం, కుమారస్వామి, వడుప్స నాయకులు సాంబయ్య, రాజ్‌మహ్మద్, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గండ్ర హరీష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, సిర్ప అనిల్, నాయకులు కాత్యరాజు సాంబమూర్తి పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో రాణించాలి : ఎమ్మెల్యే జీఎస్సార్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి నియోజకవర్గ యువకులు విద్యార్థులు, క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సూచించారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని కృష్ణ కాలనీ సింగరేణి స్విమ్మింగ్ పూల్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ రాష్ట్ర అంతర్ జిల్లా శీతాకాల స్విమ్మింగ్ చాంపియన్ షిప్ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం స్విమ్మింగ్ పోటీలల్లో విజేతలకు పతకాలు అందజేశారు. సిమ్మింగ్ అసోసియేషన్ స్టేట్ సెక్రటరీ ఉమేష్, భూపాలపల్లి స్విమ్మింగ్ అసోసియేషన్ సెక్రెటరీ మదన్మోహన్, అసోసియేషన్ సభ్యులు జల్డి రమేష్, కోచ్ పాత శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, సాంబమూర్తి, ముంజాల రవీందర్, సిర్ప అనిల్, అప్పం కిషన్, తదితరులు పాల్గొన్నారు.



సరిహద్దు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు

నవతెలంగాణ-ఏటూర్ నాగారం ఐటీడీఏ

మావోయిస్టు వారోత్సవాలు ముగింపులో భాగంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం స్పెషల్ పార్టీ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. చల్పాక అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్‌ను నిరసిస్తూ మావోయిస్టులు బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మావోయిస్టులు ప్రతీకార చర్యలకు పాల్పడే అవకాశం ఉన్నందున ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు సీఐ శ్రీనివాస్ సహకారంతో తనిఖీలు నిర్వహించారు. పోలిస్ బలగాలు పెద్ద ఎత్తున మొహరించి తెలంగాణ-చత్తీస్‌ఘడ్ సరిహద్దు ప్రాంతాలు రొయ్యూరు అటవీ గ్రామీణ ప్రాంతాలు, ముల్లకట్ట వంతెన, జాతీయ ప్రధాన రహదారిపై వాహన తనిఖీలు చేపట్టారు. గుత్తికోయ గుడాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలను ముమ్మరం చేశారు. మండల కేంద్రంలో అనుమానితుల వివరాలను సేకరిస్తూ విచారించి వదిలేస్తున్నారు. కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు

రెడ్డి సంఘం అభివృద్ధే లక్ష్యంగా కృషి

సంఘం మండల నూతన అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

రెడ్డి సంఘం అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తానని రెడ్డి సంఘం మండల నూతన అధ్యక్షుడు సూదిరెడ్డి జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని పీఎస్ఆర్ గార్డెన్ లో మండల రెడ్డి సంఘం సమావేశం కమిటీ పరిశీలకులు కొమురెల్లి భూమిరెడ్డి అధ్యక్షతన జరిగింది. నూతన అధ్యక్షులుగా సూదిరెడ్డి జనార్దన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా చింతల లింగారెడ్డి, ఉపాధ్యక్షులుగా రావుల సంపత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి .అంతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి దేవరపల్లి మల్లారెడ్డి, ప్రచార కార్యదర్శి కొత్త సుధాకర్ రెడ్డి, కార్యదర్శులుగా కొమ్మూరు సంజీవరెడ్డి, మట్ట వెంకట పాపిరెడ్డి, మిర్యాల యాదగిరి రెడ్డి వంగాల సోమిరెడ్డి, బురెడ్డి మధుసూదన్ రెడ్డి, చాపల సోమిరెడ్డి గోపి యాదవ్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సెంటర్‌లో పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ... రూ.8వేల కోట్లకు పైగా స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ విధానాలనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవలింబిస్తోందన్నారు. విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి విద్యార్థులని మోసం చేసిందని అసెంబ్లీలో విద్యారంగ సమస్యలపై మాట్లాడకపోవడం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలమైన నేటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. ఎస్ఎంఎస్ హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయిస్తూ తక్షణమే జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యారంగ సమస్యలన్నింటిని పరిష్కరించాలని, లేదంటే గత బీఆర్ ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.

సీపీఐ(ఎం) జిల్లా కమిటీలో నలుగురికి చోటు

పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

సీపీఐ(ఎం) ములుగు జిల్లా కమిటీలో మం డలం నుండి నలుగురికి ప్రాతినిధ్యం లభించిందని పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పస్రాలో మల్లారెడ్డి మీడియాతో మాట్లాడారు. 6,7 తేదీలలో ఏటూరు నాగారం మండల కేంద్రంగా పార్టీ జిల్లా మహాస భలు నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఇందులో మండలం నుండి తన తో పాటు తుమ్మల వెంకటరెడ్డి, తీగల ఆగిరెడ్డి, పొ దిళ్ల చిట్టిబాబుకు చోటు లభించిందన్నారు. మండ లం నుండి నలుగురు కీలక వ్యక్తులు జిల్లా కమిటీలో ఉండడం వల్ల పార్టీ బలోపేతానికి ఉపయోగపడు తుందని అన్నారు. పార్టీ జిల్లా కమిటీలో నలుగురికి చోటు కల్పించడం పట్ల రాష్ట్ర కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతా నికి నాయకుల ఎంపిక ఎంతగానో ఉపయోగపడు తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీ పిస్తున్నందున మండలంలో ముందస్తుగా ప్రణాళిక లను రూపొందించి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసేందుకు పార్టీ సన్నద్ధంగా ఉందని అన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా గ్యానం వాసు



నవతెలంగాణ-వెంకటాపురం

గ్యానం సారయ్య వెంకటాపురం మండలానికి సూపరిచితుడు. సారయ్య అంటే ఎర్రజేండా... ఎర్రజెండా అంటే సారయ్య. ఎక్కడ పేదల కష్టం ఉంటే వారి హక్కుల కోసం పోరాడే వ్యక్తి. ఆయన వారసుడిగా గ్యానం వాసు తన తండ్రి ఆశయం కోసం ఎస్ఎఫ్ఐ ఉద్యంలో చేరి మండలంలో సీపీఐ(ఎం) ఎదుగుదలకు కృషి చేశారు. గుర్తించిన పార్టీ నేతలు అతనికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించింది. ఈక్రమంలోనే మొన్న జగిని పార్టీ మహా సభల సం దర్భంగా ఎన్నుకున్న జిల్లా కమిటీలో వాసుకు చోటు దక్కింది. ములుగు జిల్లా కార్యదర్శి వర్గసభ్యునిగా బాధ్యతలు అప్పగించింది. భద్రాచలం డివిజన్ అమర వీరుల స్ఫూర్తితో పార్టీ అభివృద్ధికి పనిచేస్తానని వాసు చెప్పారు.

మేడారంలో సందర్శకుల సందడి



నవతెలంగాణ-తాడ్వాయి

వనదేవతల దర్శనానికి సందర్శకులు భారీగా తరలిరావడంతో మేడారం లోని సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం సందడిగా మారింది. ఆదివారం సెలవుదినం కావడం వేలాదిగా దూర ప్రాంతాల నుండి ప్రజలు పిల్లా పాపలతో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా సరి హద్దు రాష్ట్రాలైన ఛత్తీస్‌ఘఢ్, మహారాష్ట్ర నుండి సందర్శకులు వేలాదిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ అధికారులు, ఆలయ పూజారులు సకల సౌకర్యాలు కల్పించారు.

'సీఎం కప్-24' పోటీలకు విద్యార్థులు సన్నద్ధం

సూర్య ఫోటోఖాన్ కరాటే అకాడమీ కరాటే మాస్టర్ చంద హనుమంతరావు



నవతెలంగాణ -తాడ్వాయి

మారుమూల ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్-2024 పోటీలు ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఇం దులో భాగంగా ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ఇంగ్లీష్ మీడియం విద్యార్థినిలు సీఎం కప్ కరాటే పోటీలకు సన్నతమవుతున్నారు. ప్రతిరోజు ఉదయం సూర్య షోటో ఖాన్ కరాటే మాస్టర్, గురువు చంద హనుమంతరావు శిక్షణ ఇస్తున్నారు. గత పది సంవత్సరాల నుండి మండలంలోని పాఠశాలల్లో విద్యార్థినీలకు కరాటే లో "ఎల్లో (పసుపు) బెల్ట్" నుంచి "బ్లాక్ బెల్ట్" వరకు శిక్షణలో ప్రావీణ్యం పొందారు.విద్యార్థులు క్రమశిక్షణతో చాకచక్యంగా ప్రావీణ్యతను పొం దుతున్నారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ చందా హనుమంతరావు మాట్లా డుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర దారుణ్యానికి దోహదపడతాయని తెలిపారు. కరాటే క్రీడలు మహిళలకు స్వీయ ఆత్మ రక్షణకు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు కరాటే నేర్చుకోవాలని సూచించారు.

రామప్ప సరసన కోటగుళ్ళకు ప్రత్యేక స్థానం

- సాస్కి స్కీమ్‌తో కోట గుళ్ళు, గణపసముద్రం సరస్సు అభివృద్ధి
- నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల
- ప్రణాళికలు సిద్ధం చేసిన కేంద్ర పర్యాటక శాఖ
- టూరిజం హబ్ ఏర్పాటుకు కసరత్తు ప్రారంభం



నవతెలంగాణ-గణపురం

800 ఏండ్లకు పైగా చరిత్ర కలిగిన కాకతీయుల కళా వైభవానికి ఎట్టకేలకు మోక్షం లభించనుంది. కాకతీయుల వారసత్వ సంపదైన కోటగుళ్లకు కొత్త రూపు సంతరించుకోనుంది. కాకతీయులు నిర్మించిన రామప్ప ఖ్యాతి ఖండాంతరాలు దాటి ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించగా ఇప్పుడు రామప్ప సరసన కోటగుళ్ళకు ప్రత్యేక స్థానం దక్కింది. రామప్ప దేవాలయ అభివృద్ధితో పాటు శిథిల మవుతున్న కోటగుళ్ల అభివృద్ధికి సాస్కి స్కీమ్ ద్వారా చరిత్రలో మొదటిసారి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది.

యూనిస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి కేవలం 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాకతీయుల కళా క్షేత్రం గణపేశ్వరాలయం కోటగుళ్ళతోపాటు గణప సముద్రం, సరస్సు, రామప్ప సమీపంలో ఉన్న ఇంచర్ల గ్రామాన్ని కూడా సాస్కి పథకంలో చేర్చి నిధులు కేటాయించింది.

అంచలంచెలుగా అభివృద్ధి

శిథిలావస్థకు చేరిన కోటగుళ్ళు నిరాధారణకు గురి కాగా 18 సంవత్సరాల క్రితం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి దాతల సహకారంతో ఆలయాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేశారు. ఆలయ ప్రాంగణంలో గోశాలను నిర్మించారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి, కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా జరుగుతాయి. కళ్యాణాన్ని సందర్శించేందుకు పర్యాటకులు, సందర్శకులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. ఈక్రమంలో రామప్ప దేవాలయాన్ని ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించిన కేంద్ర ప్రభుత్వం కోటగుళ్ల అభివృద్ధికి, గణప సముద్రం సరస్సు అభివృద్ధికి నిధులు కేటాయించింది. గతంలో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం రూ.2కోట్లు కేటాయించి కొంత పనులు మాత్రమే పూర్తి చేసింది.

టూరిజం హబ్‌లో స్థానం...

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించక మరుగునపడి శిథిలావస్థకు చేరుకున్న కోట గుళ్ళు ఆలయం నేడు కేంద్ర ప్రభుత్వం సాస్కి పథకంలో రామప్ప తో పాటు అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు రూ. 73,74 కోట్లు కేటాయించింది. దీంతో కేంద్ర పర్యాటకశాఖ నూతనంగా తయారు చేసే టూరిజం హబ్‌లో కోటగుళ్ళకు స్థానం దక్కింది. దీంతో స్కల్ప్చర్ గార్డెన్, కొత్త రకమైన పరికరాలతో పిల్లల ఆట స్థలం, పార్కింగ్ ప్రాంతం, సీలింగ్ మండపం, సీటింగ్ బెంచీలు, తాగునీరు, డస్ట్ బిన్‌లు, సంకేతాలు, ఆన్-సైట్ ల్యాండ్‌స్కేపింగ్, ఆన్‌సైట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ తదితర పనులు చేయనున్నారు. అలాగే గణపసముద్రం సరస్సు కట్ట సుందరీకరణ కోసం సరస్సులో సెక్యూరిటీ, ఎంట్రన్స్ గేట్, పార్కింగ్ ప్రాంతం. అడ్మిన్, రెస్టారెంట్, వాష్‌రూమ్‌లు, లేక్ వ్యూ వాక్‌వే. పిల్లల ఆట స్థలం, లేక్ వ్యూ కాటేజీలు. 6ఎమ్ వెడల్పు గల సిసి రోడ్, నిర్మాణం మెడ్ ల్యాండ్‌స్కేపింగ్‌తో పాదచారుల మార్గం, లేక్ వ్యూ.పాయింట్, ఫ్లోటింగ్ జెట్టీ, బోటింగ్ పాయింట్, తదితరవి ఏర్పాటు చేయనున్నారు.



సంక్షేమ పథకాల్లో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

నవతెలంగాణ-పాలకుర్తి



సంక్షేమ పథకాల్లో ప్రభుత్వం వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు శివరాత్రి వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. వికలాంగులకు 6000 పెన్షన్ను వెంటనే అందజేయాలని, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. వికలాంగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చెరిపెల్లి యాదగిరి స్వామి, బొంకూరి ఉప్పలయ్య, వనం సోమేశ్వర్, బీరెల్లి నర్సయ్య, చెన్నూరు యాకయ్య, గాదరి శోభ, శివరాత్రి స్వర్ణ, చిట్యాల సంధ్యారాణి పాల్గొన్నారు.



గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ లోపం

పల్లగుట్టలో రోడ్డుపై నిలిచిన నీరు

అవస్థలు పడుతున్న ప్రజలు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో రోడ్డుపై నీరు నిలవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల అధ్యక్షులు సాదం రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలల్లో అండర్ డ్రైయినేజీ వ్యవస్థ సరిగ్గా లేదని అన్నారు. మురుగు నీరంతా రోడ్లపైకి వస్తున్నవని అన్నారు. గ్రామం మీదుగా వెళ్లే ప్రజల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పొలాల్లోకి, చెరువులోకి వెళ్ళడం వల్ల ప్రజలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తమైందని అన్నారు. తక్షణమే మురుగు కాలువలు నిర్మించి డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని అన్నారు.



దుర్గమ్మ, పెద్దమ్మ తల్లులకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని ఏనేబావి గ్రామంలో దుర్గమ్మ తల్లి , పెద్దమ్మ తల్లి పండుగ సందర్భంగా గ్రామస్థుల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్ హాజరై అమ్మ వార్లకు ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇరువురిని గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. వారితో పాటుగా జీడికల్ దేవస్థానం చైర్మన్ ఏలే నరసింహ్మా మూర్తి, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్, మాజీ సర్పంచ్‌లు చౌదరిపల్లి విజయ్ భాస్కర్, మార్చు శ్రీనివాస్‌రెడ్డి, జీడికల్ దేవస్థానం డైరెక్టర్ శరభారెడ్డి, రాగం నారాయణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, యువజన నాయకులు బస్వగాని అనిల్ కుమార్‌గౌడ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చిటకోరు సంపత్, నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు గొరిగే రాజు తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ మిలీనియం ఆధ్వర్యంలో

రక్తదానం, మధుమేహ నిర్ధారణ పరీక్షలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

స్థానిక వీవర్స్ కాలనీ లోని హనుమాన్ దేవాలయంలో లయస్ క్లబ్ ఆఫ్ మిలీనియం అధ్యక్షులు గాదె నర్సింహులు ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప స్వాములు 25యూనిట్లు రక్తదానం చేసారు. ఆయుష్మన్ భారత్ రక్తనిధి హైదరాబాద్ వారికి పంపించారు. కో ఆర్డినేటర్ రత్నం సహకారంతో 80మందికి షుగర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి తగు సూచనలు ఇచారు. ఈ కార్యక్రమానికి రీజనల్ చైర్మన్ చందుపట్ల రవీందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ స్వాములు భగవంతున్ని పూజిస్తూ ప్రజా సేవకార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ రీజనల్ చైర్మన్ ఏనుగు నర్సిరెడ్డి, శ్రీరామ్ శ్రీనివాస్, జోన్ చైర్మన్ రంగరాజు ప్రవీణ్ కుమార్, కార్యదర్శి వెర్రి వేణుగోపాల్, కోశాధికారి బండ భిక్షపతి, పూర్వ అధ్యక్షులు వేమల్ల నర్సిరెడ్డి, యాట వెంకటేశ్వర్లు, కామిని శ్రీనివాస్ బాబు, కోడెం శ్రీనివాస్ బొంతపల్లి నాగరాజు, కొండ శ్రీనివాస్, కామిని సమ్మయ్య, టి.సురేష్, ఎం స్వామి, వైకుంఠం, సాకేత్ వినయ్, చంద్రమౌళి,లక్ష్మణ్, యుగేందర్, బింగి నర్సింహులు, బి.వెంకటేశ్వర్లు, జి.వెంకటేశ్వర్లు, బిట్ల భాస్కర్, ఏనాగాంధుల శివ కుమార్, కె.సాయి, మయూర్, బత్తిని, శివ కష్ణ, రాజుతదితరులు పాల్గొన్నారు.



నెక్సా కారు షోరూంను సందర్శించిన వంశీధర్‌రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ జిల్లా కేంద్రంలో నూతనంగా లాంచ్ అయిన నెక్సా కారు షోరూంను కాంగ్రెస్ పార్టీ నేత గుడి వంశీధర్‌రెడ్డి ఆదివారం సందర్శించి ప్రమోషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా షోరూం మెనేజర్ మహిపాల్‌రెడ్డి శాలువాతో సత్కారించి షోరూమ్ ఫ్యూచర్స్ గుర్తించి తెలిపారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ ఓబిసి జనగామ జిల్లా చైర్మన్ లోకుట్ల ప్రవీణ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, యువజన నాయకులు బస్వగాని అనిల్ కుమార్‌గౌడ్, కాంగ్రెస్ యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిటకూరు సంపత్, యూత్ నియోజవర్గ ఉపాధ్యక్షులు గొరిగె రాజు, గండి సుకేష్ తదితరులు ఉన్నారు.



అయ్యప్పస్వామి దేవాలయానికి భూమి పూజ

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం సమీపంలో అయ్యప్ప భక్తులు, మండల ప్రజల కోరిక మేరకు హరహర అయ్యప్పస్వామి దేవాలయం నిర్మాణం చేపట్టేందుకు ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం కోసం తనవంతు సహాయ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, నాయకులు వెంగళరావు మార్కెట్ డైరెక్టర్ మోహన్ పాల్గొన్నారు.

నియోజక వర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిది

బీజేపీ, బీఆర్ఎస్ విషప్రచారాన్ని తిప్పికొట్టాలి

అధికారాన్ని అడ్డుపెట్టి దోచుకున్న కల్వకుంట్ల కుటుంబం

మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



ఎన్ని జన్మలెత్తినా స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిదని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాల నియోజక వర్గస్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ఏనాడు ఎలాంటి అభివృద్ధి పనులు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీసుకురాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శచేసే ముందు బీఆర్ఎస్ ఆలోచించుకోవాలన్నారు. కేసీఆర్ సెక్రటేరియట్ రాకుండా, మంత్రులకు, ఎమ్మెల్యేలకు కలవకుండా దుర్మార్గపు పాలన చేశారన్నారు. కేసీఆర్ నేనెప్పుడైనా అరెస్టు కావొచ్చని కేటీఆర్ డ్రామా ఆడుతున్నారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు ఉన్నాయని, నోటిఫికేషన్లు మావి.. ఉద్యోగాలు వాళ్ళవంటున్న వారు అప్పుడేం చేశారని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని కల్వకుంట్ల కుటుంబం అవినీతి, అక్రమంగా రాష్ట్ర వనరులను దోచుకుని, వేలాది ఎకరాల భూములు సంపాదించారని, 2014కు ముందు, 2024నాటి ఆస్తులన్నీ ప్రజల ముందు పెట్టాలన్నారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ధరణి అవకతవకలు, కవిత లిక్కర్ స్కాం ఒక్కొక్కటిగా సీఎం రేవంత్‌రెడ్డి బయటపెడుతుంటే కల్వకుంట్ల కుటుంబానికి నిద్రపట్టక భయ పడుతున్నారన్నారు. కల్వకుంట్ల కుటుంబ సభ్యులు జైలు, కోర్టు చుట్టూ తిరుగుతుంటే, ఆబురద వద్దనే, అధికార పార్టీతోనే నియోజకవర్గం అభివద్ధి చేసుకోవచ్చని రేవంత్ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. రాష్ట్రంలో ప్రజాశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో ప్రజల మేలుకోరి ఎన్నో కార్యక్రమాలు చేసిందని అన్నారు. ఏడాదిలో 53వేలకుపైగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌ది అన్నారు. కాళేశ్వర ప్రాజెక్టుతో ఒక్క చుక్క నీరు వాడకుండా ప్రకతి కరుణతో ఈ వానాకాలం 66లక్షల 75 వేల ఎకరాలలో వరిసాగు, కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని అన్నారు. బోనస్ బోగ



సని మాట్లాడిన హరీష్‌రావు, రైతులు పండించిన సన్నవడ్లకు ఏరాష్ట్రం ఇవ్వని విధంగా బోనస్ అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. సీఎం చొరవతో నియోజకవర్గానికి రూ.750కోట్ల అభివద్ధి పనుల మంజూరి తెచ్చానన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ దగాకోరు, దగుల్బాజీ మాటలను కాంగ్రెస్ శ్రేణులు సమర్ధవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అధినేత్రి సోనియా, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో, టీపీసీసీ మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని సూచించారు. పాత, కొత్త అనే సమస్య సమసిపోతుందని, విడిపోతే పడిపోతామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలెప్పుడొచ్చినా అందరం కలిసికట్టుగా కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని అన్నారు. పార్టీ నామినెటెడ్ పదవులు దక్కిన వారిని సన్మానించారు. ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, ఖాజీపేట దర్గా పీఠాధిపతి ఖుత్రు పాషా, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు పాల్గొనగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాపై మక్కువతో ఇటీవల పర్యటనతో ఎక్కువ సంఖ్యలో నిధులు కేటాయించడంపై ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో వరంగల్ రూపురేఖలు మారబోతున్నాయని అన్నారు. ప్రజలు, పార్టీ శ్రేణులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జగదీష్ చందర్ రెడ్డి, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, పోగుల సారంగపాణి, ఎఎంసి చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మాజీ జడ్పీటిసి బొల్లం అజయ్, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, కోళ్ల రవి, గడ్డమీది సురేష్, నాయకులు గొరిగే రవి, లోనే శ్రవణ్, బూర్ల శంకర్, నాగరబోయిన యాదగిరి, కొలిపాక సతీష్, జిల్లా యూత్ అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్, యువ నాయకులు రంగు రమేష్, నీలం యువరాజు, నియోజక వర్గ యూత్ అధ్యక్షులు ఇల్లందుల విజయ్, మండల యూత్ అధ్యక్షులు రాపోలు శివచరణ్ రెడ్డి, మంగు రామక్రిష్ణ, , తాటికాయల రాజేందర్, ఇస్రం క్రిష్ణ, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మాణిక్‌రెడ్డి

నవతెలంగాణ-జనగామ



కొన్నేండ్లుగా పేరుకపోయినా విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్స్ పత్రిక ప్రధాన సంపాదకులు పి.మాణిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. జనగామ జిల్లా కేంద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా 5వ మహాసభ సంఘం అధ్యక్షుడు పి.చంద్రశేఖర్ రావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మాణిక్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులకు బకాయి పడ్డ నాలుగు విడతల కరువుభత్యం వెంటనే చెల్లించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక గ్యారెంటీలను హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది సంబురాలు జరుపుతున్నారని అన్నారు. కానీ విద్యారంగ సమస్యలు అనేకం ఇంకా పెండింగులోనే ఉన్నా యన్నారు. ఉన్న బడులను బాగు చేయవలసిన అవసరాన్ని పక్కన పెట్టి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో మరో కొత్త బడులకు శ్రీకారం చుట్టారని విమర్శించారు. నాలుగు విడతల కరువుభత్యం ప్రకటించి తక్షణమే వేతన సవరణ కమీషన్ సిఫారసులు అమలు చేయాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. రాష్ట్రంలో అనేక యాజమాన్యాల పాఠశాలల సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం అమలు కోసం రాష్ట్రాలను ఒత్తిడి చేయడం సరి కాదన్నారు. అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయులను, పాఠశాలలను గాలికి వదిలేసి ప్రైవేటు రంగానికి ప్రోత్సాహకాలు ఇస్తూ విద్యను పేద ప్రజలకు దూరం చేసే కుట్రలు చేస్తున్నారని అన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్, ఉపాధ్యక్షు రాలు తాళ్ళపెల్లి హేమలత, జిల్లా కోశాధికారి తాడూరి సుధాకర్, జిల్లా కార్యదర్శులు యాదవరెడ్డి, చిక్కుడు శ్రీనివాస్, మడూరి వెంకటేష్, ఎఫ్‌డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గూడెల్లి కష్ణ, జిల్లా లోని 12మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలకు బాసటగా ప్రజా నాట్యమండలి

పిఎన్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు యాదగిరి

నవతెలంగాణ-జనగామ



ప్రజానాట్యమండలి ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలబడుతుందని పిఎన్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు యాదగిరి అన్నారు. జనగామ పట్టణంలోని బాలాజీ నగర్ లో ఆదివారం రెండవ రోజు నిర్వహిస్తున్న పిఎన్ఎం శిక్షణ తరగతులలో సాంబరాజు యాదగిరి పాల్గొని మాట్లాడారు. జనగామ జిల్లాలో సీపీఐ(ఎం0 నిర్వహించే ప్రజా పోరాటాలకు, ఉద్యమాలకు ప్రజానాట్యమండలి బాసటగా ఉంటుందని అన్నారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న జనగామ జిల్లా ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదన్నారు. ముఖ్యంగా ప్రాజెక్టులు విద్య, వైద్యం, ఉపాధి అందక జిల్లాలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డ్స్, అన్ని రకాల పెన్షన్స్ ఇవ్వాలని, రైతులను రక్షించాలని అన్నారు.ఉపాధి కార్మికులను, వత్తులను ఆధునికరించి ఉపాధి కల్పించాలన్నారు. జిల్లాలో పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమాలకు ప్రజలను సిద్ధం చేసేందుకు ప్రజానాట్య మండలి బాసటగా నిలుస్తుందని తెలిపారు.కార్యక్రమంలో ప్రజానాట్య మండలి ప్రతినిధులు నాయకులు ఇంజ ఎల్లయ్య, బోనాద్రి వెంకటాద్రి, కంత్రి ఐలయ్య, తూటి దేవ దానం, దాసగాని ఉమా, కాసర్ల యాదవరెడ్డి, గ్రంథమాల నరసింహస్వామి, నక్క రమేష్, మానపల్లి నిర్మల, గోల్కొండ చక్రపాణి, ఐలయ్య, చెందేటి నరహరి, నల్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలకు దిక్సూచి సీపీఐ(ఎం)

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



అనునిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న, సమస్యల పరిష్కారానికి రాజీలేని ప్రజాపోరాటాలు నిర్వహిస్తూ, దిక్సూచిగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం కత్తులరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీలలో స్టేషన్ ఘనపూర్ లో సీపీఐ(ఎం) జనగామ జిల్లా మూడో మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 27న భారీ బహిరంగ సభ వేలాది మందితో ర్యాలీ జరుగుతుందన్నారు. ఈ మహాసభలను విజయవంతానికి చేసేందుకు పట్టణంలో ఈనెల 18, 19, 20 తేదీల్లో ఇంటింటికి పార్టీ మెగా క్యాంపియన్ ప్రచారం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ మహాసభల జయప్రదానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడేపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు చిలుముల్ల భాస్కర్, కుర్ర ఉప్పలయ్య, ఐలయ్య, నర్సింహులు, మంద మహేందర్, రాజు పాల్గొన్నారు.



పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సాయం

నవతెలంగాణ-పాలకుర్తి

పాఠశాల అభివద్ధికి పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య అన్నారు. మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ వావిలాల ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలను అభివద్ధి చేయాలనే సంకల్పంతో పాఠశాల వేదికను సుందరీకరించేందుకు పదివేలు విరాళాన్ని ప్రకటించి పాఠశాలకు అందజేశారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో పూర్వ విద్యార్థులందరూ పాఠశాల అభివద్ధి కోసం సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు జయప్రసాద్ రెడ్డి, దయాకర్ రెడ్డి, శేషవల్లి, పద్మజ ,సోమలక్ష్మి, ఎస్ఎంసి మాజీ చైర్మన్ పెండ్లి మల్లయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కొనుకటి రాణి, విద్యార్థులు గంట సోమేశ్, రావుల మధు, గడ్డం శ్రీను రావుల ప్రభాకర్, పెండ్లి హరీష్,అనపర్తి స్వప్న ,పెండ్లి మమత ,కొనుకటి మమత, గడ్డం అనిత, విజయలక్ష్మి తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



భగవద్గీతలో ప్రతి సమస్యకు పరిష్కారం

కృష్ణమాచార్య సిద్ధాంతి

నవతెలంగాణ జనగామ

సమస్త మానవాళి జీవన విధానంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం భగవద్గీత చూపిస్తుందని బాణపురం వెంకటేశ్వరస్వామి దేవాలయం ఆస్థాన సిద్ధంతి తినచ సంపత్కుమార కృష్ణమాచార్య అన్నారు. టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్వర్యంలో గీతా జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక బాణపురం వెంకటేశ్వరస్వామి దేవాలయంలో భగవద్గీత శ్లోకాల పోటీలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశానికి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ రామ్‌రెడ్డి కృష్ణమూర్తి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సిధాంతి కృష్ణమాచార్యులు మాట్లాడారు. పాఠశాలలో భగవద్గీత బోధన తప్పనిసరిగా చేయాలన్నారు. గీతా వొక మతగ్రంథం కాదు అని, అది మానవాళి ఆదర్శవంతమైన జీవితానికి మార్గదర్శి, దిక్సూచి అని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న 70మంది విద్యార్థులను మూడు విభాగాలుగా విభజించి గీతా శ్లోకాలు పోటీలు నిర్వహించి విజేతలకు ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో జనగామ నిర్వాహకులు గునిగంటి రామకృష్ణ, బిక్కి అలివేణి మంగ, లావణ్య, కుమార్, వివిధ పాఠశాలల ఆచార్యులు తల్లి తండ్రులు పాలుగొన్నారు.



విజ్ఞాన,విహార యాత్రకు విద్యార్థులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

విజ్ఞాన, విహారయాత్రలో భాగంగా ప్రాథమికొన్నన్నత పాఠశాల దబ్బగుంటపల్లి విద్యార్థిని, విద్యార్థులు ఆదిరెడ్డి మెమోరియల్ అకాడమీ చైర్మన్ కల్నల్ డాక్టర్ సి.నరేందర్ రెడ్డి సహకారంతో రామప్ప, లక్నవరం, వేయి స్తంభాల గుడి, భద్రకాళి దేవాలయం సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమీర్, గొట్టే కనకయ్య, శ్రీవిద్య, దీక్షిత మమత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-నర్మెట

మండలంలో మచ్చుపహాడ్ గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులు 2004-05 10వ తరగతి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. 20ఏండ్లు పూర్తన సందర్భంగా ఆనాటి స్నేహితులు కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఉపాధ్యాయులకు మెమోంటోలు అందజేసి శాలువాతో సన్మానించారు. మా బ్యాచ్ పాఠశాలకు నేమ్ బోర్డును బహుమతిగా ఇచ్చినందుకు సంతోషంగా ఉందని ఆర్గనైజ్ చేసిన ఆర్గనైజర్‌లు రామకృష్ణరెడ్డి, గుండేటి రామచందర్, చింతకింది ప్రభాకర్, గొల్లపల్లి రాజు, కొంపెల్లి అంబేద్కర్, రాయరపు కనుకరాజు తెలిపారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కట్కూర్ గ్రామంలో మ్యక అర్జున్ మల్లయ్య పెద్ద కుమారుడు లింగం సొంత వ్యవసాయ భూమి ట్రాక్టర్ దున్నుతుండగా ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడు.

నేడు ఎమ్మార్పీఎస్ సమావేశం

నవతెలంగాణ-పాలకుర్తి

నేడు పాలకుర్తిలో ఎమ్మార్పీఎస్ విస్తతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చెరిపెల్లి యాదగిరి స్వామి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల విస్తత స్థాయి సమావేశంలో వర్గీకరణ పై చర్చించేందుకు, భవిష్యత్తులో ఉద్యమాలు నిర్వహించేందుకు మండల కమిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
సోమవారం డిసెంబర్ 09, 2024



క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

తొర్రూరు ఎస్సై ఉపేందర్

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

క్రికెట్ క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని తొర్రూరు ఎస్సై జి ఉపేందర్ అన్నారు.క్రిస్మస్ వేడుకల సందర్భంగా మండలంలోని హరిపిరాల గ్రామంలో 14 సంవత్సరాలుగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇదే ఆనవాయితీని కొనసాగిస్తూ ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడలను ఎస్సై ఉపేందర్ ప్రారంభించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలతో స్నేహభావం, క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో రాణించాలని కోరారు. క్రికెట్ నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 8న ప్రారంభమైన క్రికెట్ పోటీలు 25న ముగుస్తాయని అన్నారు. విజేతలకు, ప్రతిభ చాటిన వారికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల కిషన్‌రెడ్డి, బైరుపాక వెంకన్న, యువజన నాయకులు పరుశురాములు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



రైతుల ధాన్యం తక్షణమే కొనుగోలు చేయాలి

రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

రైతుల ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి రైతులకు రబి సీజన్‌లో పెట్టుబడి సాయం అందేలా చూడాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధి అమ్మాపురం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందని అన్నారు. నెల రోజులైనా రైతులు పోసిన ధాన్యం 50శాతం కూడా కాంటాలు నిర్వహించలేదన్నారు. మండలం లోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇదే తంతు కొనసాగుతుందని అన్నారు. ధాన్యం కాంటాలై లారీల కోసం రైతులు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. వాతావరణంలో వస్తున్న మార్పులతో రైతులు ఆందోళన చెదు తున్నారని అన్నారు. అధికారులు స్పందించి త్వరితగతిన ధాన్యం కాంటాలు నిర్వహించకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బూర్గు వివేకు, జి యాకోబు, తదితరులు పాల్గొన్నారు.



ఆదుకుంటాం : పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

బాధిత కుటుంబాలను ఆదుకుంటామని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి అన్నారు. మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్ తల్లి ఇటీవల మరణించింది. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పార్టీ గ్రామ అధ్యక్షులు కాసర్ల రంగయ్య కోడలు ఇటీవల మరణించగా బాధిత కుటుంబీకులను పరామర్శించారు. అలాగే జీకే తండా గ్రామ అధ్యక్షులు రమేష్ తండ్రి చంద్రు ఇటీవల మరణించగా మృతుడి కుంటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ ధ్యక్షులు సోమ రాజశేఖర్, విస్సంపల్లి బాలకృష్ణ, మండల నాయకులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ఇన్‌చార్జి వీవీఆర్ చార్యులు

నవతెలంగాణ-తొర్రూరు

ఉపాధ్యాయులకు రావాల్సిన అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ఇన్‌చార్జి వివిఆర్ చార్యులు అన్నారు. ఆదివారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని వందే మాతరం ఫౌండేషన్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్య నిర్వాహక వర్గ సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా ఇన్చార్జిగా వివిఆర్ చార్యులు హాజరై మాట్లాడారు. పెండింగ్ డీఏలను, పీఆర్‌సీని ప్రకటించాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని అన్నారు. 317 జీవో బాధితులను స్థానికత ఆధారంగా చేసుకుని వారి సొంత జిల్లాలకు వెళ్లే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంజిరాల నాగరాజు, గుడిబోయిన గోపికృష్ణ, మహిళా అధ్యక్షురాలు భోగ నవత, ఉపాధ్యక్షులు రాగి సోమ నరసయ్య చారి, దంతాలపల్లి మండల అధ్యక్షులు బండ శ్రీనివాస్ రెడ్డి, తొర్రూరు మండల అధ్యక్షులు మేరుగు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా బీజేపీ బైక్ ర్యాలీ

నవతెలంగాణ-మహాదేవపూర్

కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలకు నిరసనగా ఆదివారం మహాదేవపూర్ నుండి కాటారం కొయ్యూరు(నాగులమ్మ దేవాలయం)వరకు బీజేపీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు, మంథని నియోజకవర్గం ఇంచార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వ హించారు. ముఖ్య అతిథిగా చంద్రుపట్ల సునిల్ రెడ్డి హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలులో విఫలమైందన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా హామీలు అమలులో చిత్తశుద్ధి లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహాదేవపూర్ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్ మండల ప్రధాన కార్యదర్శి సురం మహేష్ రెడ్డి నాయకులు ఎమ్మార్ యాదవ్ కిషన్ జోగేశ్వరరావు, మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదానికి గురైన జర్నలిస్టుకు నాయకుల పరామర్శ

నవతెలంగాణ-గార్ల



ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటి వద్ద చికిత్స పొందుతున్న జర్నలిస్టు దువ్వా సతీష్‌ను ఆదివారం విశ్రాంత ఇన్‌కం ట్యాక్స్ అధికారి గంగావత్ రాంసింగ్ పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని మనోధైర్యం అందించారు. త్వరిత గతిన కోలుకొని పత్రిక సేవలు అందించాలని పండ్లు అందజేశారు. జర్నలిస్టును పరామర్శించిన వారిలో టీయుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్, మండల నాయకులు ఎడ్ల రాజశేఖర్, ఉద్యమకారుల ఫోరం ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ కొమ్మరాజు జగదీష్, టిజెఎస్ రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళీ తారక రామారావు, జి. పత్య నాయక్ తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చాం

- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ- కురవి

ఇందిరమ్మ రాజ్యం తెలంగాణ రాష్ట్రంలో వచ్చి ఒక సంవత్సరం గడిచిందని, గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రజలు ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొన్నారని, కానీ, గడిచిన సంవత్సర సంవత్సర కాలంలో ఇందిరమ్మ రాజ్యంలో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం అయ్యగారిపల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేశామని, కానీ, గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలను కడుతూనే



ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు రూ.719వేల కోట్లు ఉన్నట్టు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను నెరవేరుస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 28నియోజకవర్గాలలో రెండవ వరుసలో 26 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసుకోబోతున్నామని అన్నారు. ప్రతి స్కూల్లో మూడు వేల మంది పిల్లలకు అన్ని వర్గాల వారికి సమాన విద్యా అవకాశాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.పేదవారికి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలలో అదనంగా ఇవ్వబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంటా శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కురవి మండల అధ్యక్షులు వీరభద్రం, శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ చైర్మన్ కొర్ని రవీందర్, బండి శ్రీనివాస్, బండి వెంకటరెడ్డి, గార్లపాటి వెంకటరెడ్డి, బండి లక్ష్మారెడ్డి, డి జనార్ధన్ రెడ్డి, బాలగాని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అధ్యయనం కోసమే...

- ఇంటింటికి సీపీఐ(ఎం) : జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సోమయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణం లోని టూ టౌన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా సమస్యల అధ్యయనం కోసం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం చేపట్టారు. టూ టౌన్ కార్యదర్శి అల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య పార్టీ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా 21వ వార్డు బృందానికి టూటౌన్ కమిటీ సభ్యులు ఎస్‌కే తజ్జు,22వ వార్డు బృందానికి సీపీఐ(ఎం) పట్టణ నాయకులు హేమానాయక్ సారథ్యం వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య మాట్లాడుతూ... మహబూబాబాద్ పట్టణం లోని 36వార్డుల్లో సమస్యలు అధ్యయనం కోసం ఈ నెల 15 వరకు సీపీఐ(ఎం) బృందాలు పర్యటిస్తాయని అన్నారు. పట్టణ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలో సరైన రోడ్లు, డ్రైనేజీ,విద్యుత్ దీపాలు కొన్ని బజారు లో మిషిన్ భగీరథ పైప్ లైన్ లేవన్నారు. పాత మురుగు కాలువ కూలిపోయి డ్రైనేజీ నీరు బయటి పోక ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. పురాతన ఇండ్లలో చెట్లు



మొలిచి పారిశుధ్యం లోపించిందన్నారు. అలాగే అర్హులైన వితంతువు, వికలాంగులు, వృద్ధులకు పింఛన్లు రాక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పట్టణంలో 2014నుండి ఇండ్లు కట్టుకొని నివసిస్తున్న ఇండ్లకు ఇంటి నంబర్లు లేవని, ప్రజలు మీటర్లు లేక కరెంటు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే ఇంటి నంబర్లు ఇవ్వాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమౌతున్నాయని అన్నారు. రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని అన్నారు. మహబూబాబాద్ పట్టణం లోని వార్డులలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. వాటి పరిష్కారానికి సీపీఐ(ఎం) దశల వారీగా పోరాటాలు చేస్తామన్నారు. సంబంధించిన అధికార కార్యాలయల ముందు ముట్టడి కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్, పట్టణ కమిటీ సభ్యులు నక్క సైదులు ఏరియా కమిటీ సభ్యులు మందుల మహేందర్, ఇల్లుటూరి లాలయ్య, శాఖ కార్యదర్శులు రషీద్, మాచర్ల భాస్కర్, ఈదునూరి రేణుక, భూక్యా రాజేష్, 25 వ వార్డు బాధ్యులు గాడిపల్లి వెంకన్న, గుండు సురేష్, రమేష్, అంజి ప్రభాకర్, మిట్టపల్లి శంకర్,కడారి మహేందర్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు



19 శాతం తేమ ఉన్నా...

కాంటాలు నిర్వహించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి రాజన్న

నవతెలంగాణ నెల్లికుదురు

వాతావరణ పరిస్థితి వల్ల వడ్లకు తేమ శాతం ఎక్కువ కనిపిస్తుందని 19 శాతం కంటే ఎక్కువ ఉన్న వడ్లను కూడా కాంటాలు నిర్వహించి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గునిగంటి రాజన్న డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కొనుగోలు సెంటర్లను సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకొని రాజన్న మాట్లాడారు. నిరుపేదలకు ఇండ్లు లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అనేకమంది పండుటాకులకు పెన్షన్స్ నేటికి ఇవ్వక పోవడం బాధాకరం అన్నారు. కొన్ని ప్రాంతాల్లో నీటి వసతులు లేత అనేక మంది రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కొందరికి పట్టాదారు పాసుపుస్తకాలు లేవని, దీంతో వారికి రైతు సంక్షేమ పథకాలు వర్తించట్లేదని అన్నారు. అలాగే తాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. తక్షణమే స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు, మండల నాయకులు పెరుమాండ్ల బాబు గౌడ్, అశోక్ సోమయ్య, సత్తయ్య సుజాత, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు టార్పాలిన్లు సరఫరా చేయాలి

- అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి ఎన్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-బయ్యారం

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు పోసిన ధాన్యానికి వెంటనే టార్పాలిన్లు సరఫరా చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని వెంకట్రాంపురం, బాలాజీ పేట, గొల్లగూడెం, గౌరారం, వినోబా నగర్ గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..గత వారం రోజుల నుండి తుఫాన్ చిరు జల్లులతో రైతులు అతలాకుతలం చేస్తుందని, తయారైన ధాన్యం



కొనుగోలు కేంద్రాల్లో పోసి రైతులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్ ప్రభావం కూడా పెరిగే సూచనలు కనబడుతున్నందున కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యానికి పాల్తిన్ పట్టాలు వెంటనే సరఫరా చేసి ధాన్యాన్ని తడిసిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారుల దేనని అన్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల్లో పాలిథిన్ పట్టాలు సరఫరా జరగలేదని, మబ్బులు, చిరు జల్లుల వలన కొనుగోలు కేంద్రంలో పోసిన ధాన్యం వారాల తరబడి ఉందని అన్నారు. ప్రభుత్వం విధించిన తేమశాతం రావడం లేదని అన్నారు. తాలు, మట్టి, తేమ, తరుగు పేర్లతో వారాల తరబడి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఉంచుతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని అర్థం చేసుకొని తేమశాతాన్ని తగ్గించి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కాంట పెట్టి ట్రాన్స్ పోర్ట్ చేయాలని ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. లేదంటే రైతులు నష్టపోయే పరిస్థితి ఉన్నదని పేర్కొన్నారు. తడిసి రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.



అత్యంత జఠిలంగా లబ్ధిదారుల ఎంపిక

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలవాల సత్యవతి

నవతెలంగాణ-గార్ల

ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంలోని పీఎంఏవైతో అనుసంధానం చేయడంతో లబ్ధిదారుల ఎంపిక అత్యంత జఠిలంగా మారుతుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలవాల సత్యవతి ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక మంగపతిరావు భవనంలో తాళ్లపల్లి శంకర్ అధ్యక్షతన ఆదివారం జరిగిన పార్టీ ఒకటవ శాఖ సమావేశంలో మాట్లాడారు. ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోవడానికి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు ను కలిగి ఉండాలనే నిర్ణయంతో కొన్నేళ్లుగా వివాహం అయి జాబ్ కార్డు లేని నిరుపేదలకు ఇండ్ల పథకం అందని ద్రాక్షగా మారుతుందని చెప్పారు. అధికారులతో క్షేత్రస్థాయిలో వెళ్లి ప్రత్యేక యాప్ ద్వారా సర్వే నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని సీఎం ప్రకటించారని, ఆ దిశగానే ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా లబ్ధి దారులను ఎంపిక చేయాలని కోరారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలను అమలు చేసేంత వరకు శాఖల స్థాయిలలో నుండి సీపీఐ(ఎం) అధ్వర్యంలో ప్రజలను సమీకరించి పోరాటాలు చేయడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్థానిక సీహెచ్‌సీ ఆస్పత్రిలో పూర్తిస్థాయి వైద్యులు, సిబ్బంది నియామకానికి, రాంపురం చెక్ డ్యాంపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధుల మంజూరుపై ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు అలవాల రామకృష్ణ, షేక్ అబ్దుల్ గఫార్(బాజీ), గుండె టి వీరభద్రం, సంగు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

- పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ

నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా అమలు చేయాలని పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పెద్దవంగర గ్రామ కమిటీ ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా, ప్రజలను మోసం చేసిందన్నారు. రైతులకు, మహిళలకు, నిరుద్యోగ యువతకు, వృద్దులకు అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ పెద్దవంగర అధ్యక్షురాలిగా విజయ శ్రీనివాస్



పెద్దవంగర గ్రామ బీఆర్ఎస్ నూతన అధ్యక్షురాలిగా నిమ్మల విజయ శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా రాంపాక నారాయణ ఏకగ్రీ వంగా ఎన్ని కయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు విజయ శ్రీ నివాస్‌యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి సమన్వయంతో పని చేస్తామన్నారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పెద్దవంగర లో బీఆర్ఎస్ అ త్యధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని చెప్పా రు. తన ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి ఎర్ర బెల్లి దయాకర్ రావు, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మ న్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు అనపురం రవి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి, సీనియర్ నాయకులు గద్దల వెంకన్న, మాజీ వార్డు సభ్యులు ధర్మారపు యాకయ్య, సతీష్, జలగం మల్లేష్, ఏదునూరి లక్ష్మయ్య, చిలుక వెంకటయ్య, చెరుకు వెంకన్న, చెరుకు ప్రవీణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఐక్యతను చాటిన గ్రామస్థులు

నవతెలంగాణ టేకుమట్ల

ఆదివారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామంలో మారేపెల్లి పోచమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను గ్రామ యువకులు మల్లేష్, రాజుకుమార్, చంద్రమౌళి, దేవేందర్ ,నరేందర్, కిరణ్,అరుణ్, అశ్వద్దామ, కార్తీక్, ప్రణయ్, ప్రదీప్, అంజలి, అజయ్, విజయ్, ధనుష్,మధు, రామ్ చరణ్ తదితరులు పరామర్శించారు. అందరూ కలిసి రూ.15000 ఆర్థిక సహాయం చేసి గ్రామ ఐక్యతను చాటుకున్నారు.



చిన్నారి మహాలక్ష్మికి చేయూత

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన దండ్రే రమేష్ కవిత దంపతుల చిన్న కూతురు మహాలక్ష్మి కాలేయ సంబంధిత సమస్యతో అవస్థ పడుతున్నది. గత నవంబర్‌లో హైదరాబాద్ బంజారాహిల్స్ లోని రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో లివర్ ట్రాన్స్ ప్లాంట్ ఆపరేషన్ జరిగిన విషయం అందరికీ విదితమే. కాగా నెల రోజులపాటు జరిగిన ఈ వైద్యానికి దాదాపు రూ.35 లక్షలకు పైగా ఖర్చు అయిందని, డిశ్చార్జ్ అనంతరం కూడా మరో మూడు నెలలపాటు వైద్యుల పర్యవేక్షణలో ఉండేట ట్లుగా హైదరాబాదులోనే ఉంటున్న విషయాన్ని ఓ ఎన్ఆర్ఐకి(దేవేందర్ ఆర్ఎంపి) వివరించారు. మానవత్వంతో చ లించిపోయిన ఎన్ఆర్ఐ డిశ్చార్జ్ అనంతరం అయ్యే వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం చిన్నారి మహాలక్ష్మికి అండగా ఉంటానంటూ భరోసా కల్పించారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్



కాంగ్రెస్ పార్టీ మహాముత్తారం మండలం బోర్లగూడెం నాయకులు చకినాల రవి తండ్రి లచ్చయ్య ఇటీవల మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. అనంతరం ఆర్థిక సాయం అంజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, పక్కల సడవలి, గ్రామశాఖ అధ్యక్షులు నవరమ్‌నాయక్, డిసిసి కార్యదర్శితూటి భాస్కర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ వావిళ్ళ పాపయ్య, నాయకులు సుదాటి సుగుణాకర్‌రావు, ఠాకూర్ రవి, బొబ్బల కొమరయ్య, గండ్ర రామారావు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
భూపాలపల్లి-ములుగు
సోమవారం డిసెంబర్ 09, 2024


బాధిత కుటుంబానికి 'శ్రీరామ్' చెక్కు అందజేత



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన బోనగంటి కిరణ్ ఇటీవల మృతిచెందాడు. మృతుడు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీదారుడు కాగా కంపెనీ ఇన్సూరెన్స్ ఆర్థిక బీమా నుంచి రూ.5,15,910విలువైన చెక్కు వచ్చింది. ఆదివారం సంబంధిత చెక్కును మృతుడి భార్య బోనగంటి భవానికి జిల్లా కేంద్రంలోని భూపాలపల్లి పట్టణ రిసోర్స్ సెంటర్‌లో శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజీఎం సురేష్, డీఎం వినయ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ఏజీఎం అట్ల సురేష్ డి ఎం వినయ్ ,భూపాలపల్లి బ్రాంచ్ మేనేజర్ సంతోష్ , డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ మరియు డెవలప్మెంట్ ఆఫీసర్లు సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

సోమన్‌పల్లి బ్రిడ్జిపై కూలిన చెట్లు



ట్రాఫిక్ జామ్.... క్లియర్ చేసిన పోలీసులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల సరిహద్దులో ఉన్న అడవి సోమన్‌పల్లి బ్రిడ్జిపై ఆదివారం గాలి బీభత్సవానికి చెట్లు కూలాయి. దీంతో ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న కాటారం సిఐ నాగార్జునరావు, కొయ్యూర్ ఎస్ఐ వడ్ల కొండ నరేశ్ ఆధ్వర్యంలో చెట్లను తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యూర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నేడు సోనియాగాంధీ

జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితేల రాజయ్య

నవతెలంగాణ -మల్హర్‌రావు

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలు నేడు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేడు నిర్వహించే సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నిర్వహించే జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్ నాయకులు, మహిళలు నాయకులు హాజరు కావాలని కోరారు.

విజయవంతం చేయాలి

మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్

నవతెలంగాణ -తాడ్వాయి

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నేడు సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. నేడు సోమవారం నిర్వహించే సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ప్రతి గ్రామంలోని గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నిర్వహించే సోనియా గాంధీ జన్మదిన వేడుకలకు పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, మహిళలు అందరూ హాజరు కావాలని కోరారు.

నేడు మండల కేంద్రంలో వేడుకలు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పి వెంకటకృష్ణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

నేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ తెలిపారు. ఆదివారం వెంకటకృష్ణ మీడియాతో మాట్లాడుతూ నేడు ఉదయం 9గంటలకు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద ఇందిరా గాంధీ విగ్రహం వద్ద సోనియా గాంధీ జన్మదిన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సైన్స్ ఫెయిర్‌లో భూపాలపల్లి మైనారిటీ గురుకుల విద్యార్థుల ప్రతిభ

జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిట్స్ స్కూల్‌లో జరిగిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో భూపాలపల్లి మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబర్చి ప్రతిభ చాటారు. జై జవాన్.. జై కిసాన్ ..అనే.. నినాదంతో రైతులు... రాత్రింభవళ్ల కష్టపడుతున్నారనే నేపథ్యంలో రైతుల కోసం.. పాముల నుండి రక్షించుకోవడం కోసం చేసిన పరిశోధన ఆహూతులను ఆకట్టుకుంది. అలాగే మురికి నీటి శుద్ధికరణ పరిశోధన, ఇండస్ట్రియల్‌లో కెమికల్ విడుదలయ్యే సమయంలో సి గ్యాస్ ఎలా కనిపెట్టాలో తెలుసుకునే పరిశోధనలో సీనియర్ విభాగంలో జిల్లాస్థాయిలో ద్వితీయ బహు మతి సాధించారు. మైనార్టీ గురుకుల విద్యార్థులు సాయి చరణ్, ఎస్ సాయి చరణ్, బి శివ యాదవ్, అరుణ్ కుమార్ పాల్గొని సీనియర్ విభాగంలో డిస్ట్రిక్ లెవెల్‌లో ద్వితీయ బహుమతి సాధించారు. వారికి భూపాలపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మెమోంటోతోపాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్‌లో భూపాలపల్లి జిల్లాకు చెందిన ఇద్దరికి చోటు





నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్‌లో భూపాలపల్లి జిల్లాకు చెందిన ఇద్దరికి ప్రాతినిధ్యం కల్పించారు. ఆదివారం హైదరాబాదులో జరిగిన తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన ఇద్దరికీ ప్రాతినిధ్యం కల్పించారు. తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసి యేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఇమామ్ బాబా షేక్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా సయ్యద్ అజారుద్దీన్ ను ఎన్నుకున్నారు. ఈ నియామకంకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా తరపున వారు కృతజ్ఞతలు తెలిపారు.

చీమల సందీప్‌కు సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్‌ను ఆదివారం కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో సన్మానించారు. అయ్యప్ప ఆలయ వ్యవస్థాపకులు బచ్చు అశోక్, ఆలయ కమిటీ అధ్యక్షులు బచ్చు ప్రకాష్, ఆలయ కమిటీ కార్యదర్శి రామకృష్ణ, గురు స్వాములు మద్ది నవీన్, సదానందం, సురేష్ హాస్పిటల్ ప్రొప్రైటర్ సురేష్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అనంతుల రమేష్, నగేష్, నందు, ఆలయ, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అలాగే కాటారం మండల కేంద్రంలో చీమల సందీప్‌ను జాతీయ బిసి సంక్షేమ సంఘం కాటారం డివిజన్ అధ్యక్షులు ఆత్మకూరి స్వామి యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గం ఇన్‌చార్జి దుర్కి కుమార్‌యాదవ్ కలిసి చిరు సత్కారం చేశారు.

మృతుడి కుటుంబానికి బీజేపీ పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన మంద కృష్ణ మాదిగ వ్యక్తిగత పీఏ దూడపాక శ్రీనివాస్ తాత లింగయ్య అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దుగ్యాల రామ చంద్రరావు బీజేపీ మండల నాయకులతో బాధజత కుటుంబాన్ని పరామర్శించారు. అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కూర సురేందర్‌రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు ఎడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

బంధాల గ్రామపంచాయతీ రోడ్లకు మరమ్మతులు చేయాలి

బంధాల మాజీ సర్పంచ్ ఊకె మోహన్‌రావు

నవతెలంగాణ -తాడ్వాయి



బంధాల ఏజెన్సీలో రోడ్లు లేక, రవాణా సౌకర్యం లేక ఆదివాసి గిరిజనులు నానా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే తారు రోడ్డు వేయాలని బంధాల మాజీ సర్పంచ్ ఊకె మోహన్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం "నవ తెలంగాణ"తో మాట్లాడుతూ... బంధాల ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోయిందని అన్నారు. ఇక్కడి గిరిజనులు దుర్భర జీవితాలు అనుభవిస్తున్నారన్నారు. బంధాల గ్రామపంచాయతీ పరిధిలో బంధాల, పోచాపూర్, బొల్లెపెల్లి, అల్లిగూడెం, నర్సాపూర్ (పిఎల్) ఆదివాసి గ్రామాలు ఉన్నాయని, ఆదివాసీ గిరిజనులే నివసిస్తున్నారని అన్నారు. కొన్నేండ్లుగా సరైన రోడ్డు లేక, 108, 104 సేవలందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బంధాల గ్రామపంచాయతీ పరిధి 5 గ్రామాలకు రోడ్లు లేవన్నారు. ఆదివాసీ గిరిజనులు 10 నుంచి 20 కిలోమీటర్లు దూరం కాలినడకన ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. దీంతో వైద్యం కోసం ఆసుపత్రులకు చేరేలోపే ప్రాణాలు విడిస్తున్నారని ఆవేదన చెందారు. బస్సు ఎక్కాలంటే సుమారు 40, 50 కిలోమీటర్లు పస్రా గ్రామానికి వచ్చి ప్రయాణం చేయాలన్నారు. "గుండాల" టూ "హన్మకొండ" బస్సులు ఉదయం ఒక సర్వీస్, సాయంత్రం ఒక సర్వీస్ మాత్రమే ఉన్నాయని అన్నారు. ఏటూర్ నాగారం ఐటిడిఏకు బంధాల ఏజెన్సీ గ్రామాలు కూతవేటు లోనే ఉన్నాయని, అభివృద్ధి మాత్రం శూన్యం అన్నారు. బంధాల, పోచాపూర్, బొల్లెపెల్లి, అల్లిగూడెం నర్సాపూర్ (పిఎల్) గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని అన్నారు. ఎవరు కూడా పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దివాకర, ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా స్పందించి వెంటనే రోడ్లు నిర్మించాలని ఆయన కోరారు.

నేడు మావోయిస్ట్ బంద్‌కు సీపీఐయుఎస్ఐ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-మహదేవపూర్

హిడ్మా ఆపరేషన్ అంటూ విప్లవకారుని కోసం వందల కోట్లు ప్రజా ధనాన్ని కేంద్రం బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు వృధా చేస్తున్నాయని, దండకారణ్యంలో మారణ హోమాన్ని ఆపివేయాలని సిపిఎస్‌యుఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న కోరారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం చల్పాక ప్రాంతంలో మావోయిస్టులపై ఈ నెల 2న జరిగినటు ఎన్కౌంటర్ పచ్చి బూటకం అన్నారు. పేద ప్రజల విముక్తి కోసం నిస్వార్థంతో పోరాడుతున్న ఆదివాసి బిడ్డలపై విష ప్రయోగం చేసి తీవ్ర చిత్రహింసలకు గురిచేసి హత్య చేసిన ప్రభుత్వాల తీరును ఖండిస్తున్నామన్నారు. ములుగు జిల్లా చల్పాక లో జరిగిన ఎన్కౌంటర్ పై హైకోర్టు జెడ్జి చే న్యాయ విచారణ జరిపించాలన్నారు. నేడు మావోయిస్ట్ పార్టీ తలపెట్టిన బంద్‌కు సీపీయుఎస్ఐ సంపూర్ణ మద్దతుఉంటుందన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం డిసెంబర్ 09, 2024

తూర్పు కోటలో అఖిలపక్ష సమావేశం

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఖిలా వరంగల్ తూర్పుకోటలో 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ అధ్యక్షతన ఆదివారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో తూర్పు కోటలో సీసీ కెమెరాల ఏర్పాటు,ఇతర అంశాలపై చర్చించారు. పది రోజులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అందుకు అందరూ సహకరించాలని తీర్మానించారు. సమావేశంలో అఖిలపక్ష నాయకులు కందిమల్ల మహేష్, ఎల్లయ్య, బోయిని దూడయ్య, వీరన్న, చందర్, రాంబాబు, శ్రీనివాస్, కరుణాకర్, కేశవ, ప్రతాప్, కుమార్, రాజమల్లు, వాసుదేవ్, శ్రీధర్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



వెల్లువిరిసిన బాల్య స్నేహం

ఘనంగా అపూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-రాయపర్తి

దాదాపు 24ఏండ్లకిందట వారంతా కలిసి ఒకే పాఠశాలలో చదువుకున్నారు. తరువాత వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. ఆదివారం తిరిగి అదే పాఠశాలలో కలుసుకొని నాటి మధుర జ్ఞాపకాలను నెమరేసుకొని పంచుకున్నారు. దీంతో రాయపర్తి జడ్పీఎస్ఎస్ పాఠశాల అవరణం ఆనందపరవశంతో నిండింది. పాఠశాలలో 1998-99 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా జరుపుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ కుటుంబ సభ్యుల బాగోగులు తెలుసుకున్నారు. చదువుకున్న రోజుల్లోని జ్ఞాపకాలను పంచుకొని ఉబ్బి తబ్బిపోయారు. కలిసి చదువుకున్న తరగతి గదులను, బ్లాక్ బోర్డులను చూసుకుంటూ ఒక్కింత భావోద్వేగానికి గురయ్యారు. క్రీడా మైదానంలో కలియ తిరుగుతూ చిన్న పిల్లల గంతులు వేశారు. అందరూ కలిసి విందు భోజనాలు ఆరగించి గ్రూప్ పొటోలు దిగి నూతన జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు బిల్లా విజయలక్ష్మి, ఎన్నం రాంనర్సయ్య, రఘునందన్‌రెడ్డి, కొయ్యడ వాసంతి, పాకాల చంద్రశేఖర రావు, కొల్లూరి డానియల్‌లను పూలమాలలు, శాలువాలు, మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని పర్వతగిరి శ్రీ వేణు గోపాలస్వామి భక్త బృందం సభ్యులు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం మాజీ సర్పంచ్ గోనే విజయలక్ష్మి ఆధ్వర్యం లో శివ నామం రామ నామం జపిస్తూ 100ప్రతులను రాశారు. అనంతరం వారు మాట్లాడుతూ శృంగేరీ పీఠం జగద్గురువుల ఆశీస్సులతో దేశం మొత్తం శివ నామం, రామనామం ప్రతులు వంద కోట్లు లిఖించి, శృంగేరిలో నిర్మించబోయే రామాలయంలో ఇవి నిక్షిప్తం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీ వేణు గోపాలస్వామి భక్త బృందం సభ్యులు సూరం పద్మజ, చింతపట్ల మాలతి, సుభాషిణి, కృష్ణవేణి, మల్లిఖార్జున్, గోనే సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మీసేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

నవతెలంగాణ-వరంగల్



మీసేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా 8వ రోజు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్, కమ్యూని కేషన్స్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విజ యోత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో ఆదివారం వరంగల్ మీ సేవా ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ నుండి ఎంజీఎం వరకు నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేటుకు చెందిన వందలాది మందికి మీసేవా కేంద్రాల ద్వారా రెవెన్యూ శాఖ 250కు పైగా అందిస్తున్న సేవలను ప్రజలు, రైతులు, విద్యార్థులు వినియోగించు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా యువజన క్రీడల అధికారి సత్య వాణి, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ మండల స్థాయి క్రీడలకు ఏర్పాట్లు

నవతెలంగాణ-వర్ధన్నపేట



రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న విజయోత్సవాల్లో భాగంగా సీఎంకప్-2024 క్రీడలు మండల స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో గ్రామ స్థాయి క్రీడలు నిర్వహించి మండల జిల్లా స్థాయిలో జరిగే క్రీడలకు అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. వర్ధన్నపేట మండలస్థాయి క్రీడలు ఇల్లంద గ్రామంలో నిర్వహించేందుకు ఇల్లంద జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేశారు. వాలీబాల్, ఖోఖో, యోగా పలు రంగాల్లో పోటీలు నిర్వహించేందుకు ఇల్లంద ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఈ నెల 10, 11, 12తేదీల్లో మండల స్థాయి నిర్వహిస్తున్నట్లు పాల్గొనేవారు వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం చేయనున్నట్లు వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ, స్పెషల్ అధికారి వెంకటేశ్వర్లు, ఇల్లంద గ్రామ స్పెషల్ అధికారి, మండల తహసిల్దార్ విజయసాగర్ తెలిపారు. ఇల్లంద గ్రామంలోని అన్ని ఏర్పాట్లు చేసినట్లు స్థానిక పంచాయతీ కార్యదర్శి రామారావు తెలిపారు.

స్నేహితురాలికి ఆర్థికసాయం

నవతెలంగాణ-వర్ధన్నపేట



స్నేహితులు కేవలం సుఖాల్లోనే కాదు కష్టాల్లోనూ తోడుంటామని వర్ధన్నపేటలో నిరూపించారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన పోలిశెట్టి హైమావతి తండ్రి వలిశెట్టి రఘుపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పదో తరగతి నాటి స్నేహితులు కలిసి హైమావతిని పరామర్శించి ఓదార్చారు. హైమావతికి తమవంతుగా రూ.15వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. తమతో పాటు చదువుకున్న స్నేహితులకు ఎప్పుడు ఇలాంటి కష్టం ఎదురైనా మేమంతా తోడు ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో కొండేటి మధు, తుమ్మల శ్రీధర్, గాయాల సుమన్, తోటకూరి శ్రీధర్, గిరిక సురేష్, చందు అశోక్, ప్రవీణ్, గజ్జల రమేష్, సుదర్శన్, మైదం రజిత, మాధవి, ఎండి హసీనా, తుమ్మల ఎల్లయ్య సంకురి శ్రీను, చిన్న ప్రవీణ్, హేమంత్, అయితే రవి, డి అశోక్, దామర రాజు, తదితరులు ఉన్నారు.

ఇంతియాజ్‌పై ఆరోపణలు మానుకోవాలి

నవతెలంగాణ -కాశిబుగ్గ



అందరినీ కలుపుకపోతూ డివిజన్‌ను అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్‌పై చౌకబారు ప్రకటనలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఆదివారం ఎన్టీఆర్ నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్, ఎన్టీఆర్ నగర్ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ తదితరులు మాట్లాడారు. ఎన్టీఆర్ నగర్‌లో గతంలో రెండేండ్లు పదవీ కాలానికి అభివృద్ధి కమిటీని వేయగా గడువు ముగియడంతో ఇటీవల కొత్త కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు. కానీ తన భర్త పదవిపోవడంతో ఓ మహిళ ఇతర మహిళలకు కూడగట్టుకొని సయ్యద్ ఇంతియాజ్‌ను లక్ష్యంగా చేసుకొని మహిళలను అవమాన పరచాడని అసత్య ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మహిళలంటే ఎంతో గౌరవించే ఇంతియాజ్ ఓ మహిళ జీవితాన్ని నిలబెట్టేందుకు సామరస్యంగా పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడదామని ప్రయత్నించగా బిజెపికి చెందిన మహిళ 40మందిని కూడగట్టుకుని స్టేషన్‌లో అనవసర రాద్ధాంతం చేయడంతో ఇంతియాజ్ సామరస్యంగా మాట్లాడుకుందామని చెప్పారని అన్నారు. కానీ సదరు బిజెపి మహిళ బిజెపి టీఆర్ఎస్ పార్టీలకు చెందిన వారిని కూడగట్టుకుని ఇంతియాజ్ మహిళలను అవమానించారని అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర అభివద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కొత్తపల్లి యాదగిరి, ఈర్ల రాజు కోశాధికారి కర్రు రాజేందర్ ప్రతినిధులు ల్యాగల బిక్షపతి, ఓర్సు అంజయ్య, పల్లెపాటి రమేష్ రెడ్డి, చెరుకు హరిబాబు, ప్రశాంత్, సారంగం, భారత్, వినయ్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎస్.కె శైలది, ఏలేంద్ర, నాగలక్ష్మి,నాజిమా, సరిత, తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

వెలమ సంఘం నాయకులు

నవతెలంగాణ - పర్వతగిరి



వెలమ సంఘం నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా పర్వతగిరి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం పర్వతగిరి మండల పద్మనాయక వెలమ సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాలో మాట్లాడుతూ బాధ్యతయుతమైన పదవిలో ఉండి సమాజంలో కులాల మధ్యల వివాదాలు రేపేలా, హింసను ప్రేరేపించేలా మాట్లాడిన షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌పై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల పద్మనాయక వెలమ సంఘం నాయకులు ఎన్నమనేని అశోకరావు, దుగ్యాల వసంత్ రావు,ఎర్రబెల్లి కిషన్‌రావు, తక్కళ్లపెల్లి దేవేందర్‌రావు, గుజ్జ రామారావు, కరిమిళ్ల దుర్గారావు, మసాడి రాజేశ్వరరావు, ఎన్నమనెని వెంకటేశ్వరరావు, సూరినేని విజయ్, తక్కలపెళికల ఉపేందర్, పూర్ణచందరరావు, లక్ష్మణ్‌రావు యుగేందర్‌రావు, సుధాకర్‌రావు, పురుషోత్తంరావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

వరంగల్

శుక్రవారం డిసెంబర్ 6, 2024 www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వారదులు

సమిష్టి కృషి ఫలితమే నేటి ప్రజా ప్రభుత్వ ఏర్పాటు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన మడికొండ సత్యసాయి కన్వెన్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవ సభలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కుసుర్ పాషా, జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో ఏ జిల్లాకు రానన్ని నిధులను సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాకు మంజూరు చేశారని, సమిష్టి కృషి వల్లే అభివృద్ధి సాధ్యమని తెలిపారు.



ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

నవతెలంగాణ-శాయంపేట

ప్రజాపాలన ఉత్సవాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ప్రభుత్వాన్ని విమర్శించారు. మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ఆదివారం హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు మంద భద్రయ్య అధ్యక్షత నిర్వహించగా ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని, ఆ హామీలను విస్మరించారని, ఇచ్చిన మాట ఉత్తదేనా అని ఆయన ప్రశ్నించారు. ప్రజా పాలన ఉత్సవాల పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగానికి పాల్పడడం సిగ్గుచేటని విమర్శించారు. ఎన్నికల హామీలపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అమలు చేసి ప్రజలను ఆదుకోవాలని లేకపోతే తగిన గుణపాఠం తప్పదన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు అందరూ సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శన చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసరెడ్డి, పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, కర్ర రాజిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మమ్మహద్ ఉస్మాన్, వక్కాల కిసాన్, దామరకొండ రమేశ్, కుసం బుచ్చయ్య, మొగిలి, శ్రీనివాసరావు, మహేశ్వరపు రవీందర్, మంద భద్రయ్య పాల్గొన్నారు.

మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

షుగర్, శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి మెడికవర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్టు ఆస్పత్రి మేనేజ్‌మెంట్ తెలిపారు. షుగర్ శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రత్యేకంగా మెడికవర్ హాస్పిటల్స్, వరంగల్ వారు 3500 రూపాయలు విలువ గల ఆర్‌బిఎస్ షుగర్ టెస్ట్ ఈ సిజి, యూరిన్ షుగర్, ఎక్స్-రే, ఫల్మనరీ ఫంక్షన్ టెస్ట్ పిఎఫ్ టి డాక్టర్ ఫోటోగ్రాఫర్ ఉచితంగా అందిస్తున్నట్టు తెలిపారు.డిసెంబర్9 నుండి 20 డిసెంబర్, 2024 వరకు వైద్య పరీక్షలు చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని వరంగల్ జిల్లా పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగించుకోవాలని సూచించారు.

అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన డీసీఎం

నవతెలంగాణ-ఐనవోలు

మండలంలోని పంథిని గ్రామ స్టేజి సమీపంలో ఓ డీసీఎం వ్యాన్ అదుపు తప్పి చెట్టును ఢీకొట్టిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. పత్తిలోడ్‌తో వరంగల్ వైపు వెళ్తున్న డీసీఎం వాహనం ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కు పోగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని డ్రైవర్ బయటకు తీశారు. ఈ ఘటనతో రోడ్డుకి ఇరువైపులా భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఘటన స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు దగ్గరుండి సహాయక చర్యలు చేపట్టారు.క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఎం జీఎం ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచనలు చేశారు.

చికిత్స పొందుతూ డీసీఎం డ్రైవర్ మృతి

ప్రమాదవశాత్తు చెట్టుకు ఢీకొన్న డీసీఎం క్యాబిన్లో ఇరుక్కున్న డ్రైవర్‌ను వెలికి దీసి అంబులెన్స్‌లో ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు.



కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని మతాలకు సమాన స్వేచ్ఛ

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలకు సమాన స్వేచ్ఛ కలిగిస్తుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం హనుమకొండ సెయింట్ బాప్టిస్ట్ చర్చిలో జరిగిన మహిళా క్రిస్మస్ వేడుకల్లో నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఆయన సతీమణి నీలిమారెడ్డితో కలిసి సీతక్క కొవ్వత్తులో ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరీమణులకు, సోదరులకు, మత పెద్దలకు, వక్తలకు ముందుగా మేరీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని మతాలను గౌరవిస్తూ రాజ్యాంగంలో పొందుపరిచిన భాధ్యతలకు లోబడి ఎప్పుడు పని చేస్తుందని తెలిపారు. ఆక్రమణలకు గురౌతున్న క్రిస్టియన్ భూములను, వక్ఫ్ బోర్డు ఆస్తులను,ఆలయాల మాన్యాలను కాపాడే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులపై ఉందని తెలిపారు. అనంతరం మహిళా సోదరీమణులతో కలసి క్రిస్మస్ కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత ప్రబోధకులు, పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం ఐక్యంగా ఉద్యమించాలి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గండి సురేష్

ఎమ్మార్పీఎస్ నెల్లుట్ల గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-లింగాలఘనపురం



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేసుకోవడం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉద్యమించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గండి సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమ పునర్నిర్మాణంలో భాగంగా ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు నల్ల ఉపేందర్ మాదిగ ఆధ్వర్యంలో నెల్లుట్ల నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్‌మాదిగ, సీనియర్ నాయకులు నల్ల లాజర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గండి సురేష్ మాదిగలు హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగ, మాదిగ ఉప కులాలకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ఆతీర్పును ధిక్కరిస్తూ న్యాయమైన హక్కుపై కుట్రలు చేస్తున్నారని ఆ కుట్రలను తిప్పికొట్టి ఎస్సీ వర్గీకరణ అమలు కోసం పోరాడాలని కోరారు. ఎమ్మార్పీఎస్ నెల్లుట్ల గ్రామ కమిటీ అధ్యక్షులు నల్ల నాగరాజు మాదిగ, ఉపాధ్యక్షులు మిడతపల్లి నాగరాజు మాదిగ, ఎడ్ల భాస్కర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి బొట్ల రాజన్ బాబు మాదిగ, కార్యదర్శులు బొట్ల రాజు మాదిగ, చెరుపల్లి కష్ణ మాదిగ, సంయుక్త కార్యదర్శి నల్ల నవీన్ మాదిగ, ప్రచార కార్యదర్శి నల్ల నవీన్ మాదిగ, కార్యవర్గ సభ్యులు నల్ల రమేష్ మాదిగ, నల్ల హరీష్ మాదిగ, మూలనుకుంట్ల యాదగిరి మాదిగ, నల్ల శ్యామ్ మాదిగ, మిడతపల్లి పరశురాం మాదిగ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు గండి కరుణాకర్ మాదిగ, నెల్లుట్ల నాయకులు జాతి నేతలు నల్ల మైసయ్య మాదిగ, నల్ల భాస్కర్ మాదిగ, నల్ల పెద్ద మైసయ్య, నల్ల స్వామి మాదిగ, నర్సింగ యాదయ్య, గంపాల ఎల్లయ్య, బొజ్జం ప్రభాకర్, లక్ష్మణ్, మిడతపల్లి నరసయ్య, కత్తుల పరశురాములు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల హామీని నెరవేర్చాలి

ఎంఈఓకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-తాడ్వాయి

రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని సీఎం ఇచ్చిన హామీ వెంటనే నెరవేర్చాలని ఎస్ఎస్ (సమగ్ర శిక్ష) ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా జేఏసీ నాయకుడు నీలం బాబు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఎంఈఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం 13/09/2023 న హన్మకొండ లో అప్పటి కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షుడు ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు విద్యా శాఖ లోని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల అందరిని రెగ్యులర్ చెయ్యాలని కోరారు. ఆ లోపు తక్షణమే పే స్కెల్ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు.



సిపిఎం జిల్లా కమిటీలో నలుగురికి చోటు

సోమ మల్లారెడ్డి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి

నవతెలంగాణ-గోవిందరావుపేట

సిపిఎం పార్టీ ములుగు జిల్లా కమిటీలో మండలం నుండి నలుగురికి ప్రాతినిధ్యం లభించిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పసరలో మల్లారెడ్డి మీడియాతో మాట్లాడారు. 6 ,7 తేదీలలో ఏటూరునాగారం మండల కేంద్రంగా సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు నిర్వ హించడం జరిగిందన్నారు. ఈ మహాసభలలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఏర్పడిన జిల్లా కమిటీ లో మండలం నుండి తనతో పాటు తుమ్మల వెంకటరెడ్డి, తీగల ఆగిరెడ్డి, పొదిళ్ల చిట్టిబాబులకు చోటు లభించిందన్నారు. మండలం నుండి నలుగురు కీలక వ్యక్తులు జిల్లా కమిటీలో ఉండడం వల్ల పార్టీ బలోపేతానికి ఉపయోగపడుతుందని అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీలో నలుగురికి చోటు కల్పించడం పట్ల రాష్ట్ర కమిటీ నాయకులకు కతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఎదుగుదలకు నాయకుల ఎంపిక ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నందున మండలంలో ముందస్తుగా ప్రణాళికలను రూపొందించి పార్టీ గెలిపి లక్ష్యంగా పనిచేసేందుకు పార్టీ కార్యవర్గం సన్నద్ధంగా ఉందని అన్నారు.

నేడు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటకృష్ణ

నవ తెలంగాణ-గోవిందరావుపేట

నేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ తెలిపారు. ఆదివారం వెంకటకష్ణ మీడియాతో మాట్లాడుతూ సోమవారం ఉదయం 09:00 గంటలకు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద గల ఇందిరా గాంధీ విగ్రహం వద్ద శ్రీమతి సోనియా గాంధీ గారి 78వ జన్మదినం శుభ సందర్భంగా జన్మదిన కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు.